aruhi
aruhi group
BBTV
BBTV TELUGU

www.mahaaprabha.com

నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

శుక్రవారం
30-10-10-2026 సంపుటి : 01 సంచిక : 218 పేజీలు : 08 వెల : ₹ 5/-

BESQATI
www.besqati.com
besqati.com
Contact : info@besqati.com

Published From RANGAREDDY,TELANGANA. తెలంగాణ NAMASTEY MAHAAPRABHA TGTEL/26/A0738 mahaaprabha.com Email : info@mahaaprabha.com

భారత్‌ను తీవ్రంగా దెబ్బకొట్టనున్న ఎల్‌నినో..

- మార్చి నాటికి 55 వేల మరణాలు..!
- అసాధారణ ఉష్ణోగ్రతలతో ప్రాణనష్టం పెరిగే అవకాశం
- అక్టోబర్ నుంచి 2027 మార్చి వరకు తీవ్ర ప్రభావం
- మార్చి నెలలోనే అత్యధిక మరణాలు సంభవించవచ్చని అంచనా
- ప్రపంచవ్యాప్తంగా 3.73 లక్షల అదనపు మరణాలకు అవకాశం
- నైజీరియాలో 56 వేలు, ఇండోనేషియాలో 29 వేల మరణాల అంచనా
- డిసెంబర్‌లో ఎల్‌నినో తీవ్రత గరిష్ఠానికి చేరవచ్చని హెచ్చరిక



చదువుకున్నవారే మోసపోతే ఎలా?

- డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన
- ఫోన్‌లో బెదిరిస్తే అరెస్టయినట్లు ఎలా నమ్ముతారు?
- విద్యావంతులూ మోసగాళ్ల ఉచ్చులో చిక్కుకోవడంపై విస్మయం
- బ్యాంకులు ఖాతాదారులకు రక్షణ కవచంగా నిలవాలి
- అనుమానాస్పద లావాదేవీలను ఎందుకు అడ్డుకోవడం లేదు?
- బాధితులకు పరిహారం అంశాన్ని ప్రస్తావించిన సీజేఐ సూర్యకాంత్



తెలంగాణలో ప్రతి పెట్టుబడికీ నాదే గ్యారంటీ!

పారిశ్రామికవేత్తలకు సీఎం రేవంత్‌రెడ్డి బంపర్ ఆఫర్

- పెట్టుబడులను రెట్టింపు చేయండి.. లాభాలనూ రెట్టింపు చేసుకోండి
- పెట్టుబడులకు సంరక్షకుడిగా ఉంటానని ముఖ్యమంత్రి భరోసా
- 2034 నాటికి లక్ష కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
- 2047 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక శక్తిగా తెలంగాణ
- దేశ ఆర్థిక వ్యవస్థలో రాష్ట్ర వాటాను 10 శాతానికి పెంచుతాం
- హైదరాబాద్‌కు అనుసంధానంగా మూడు హైస్పీడ్ రైలు కారిడార్లు
- డిసెంబర్ 7 నుంచి మూడు రోజులపాటు ప్రపంచ పెట్టుబడుల సదస్సు

న్యూఢిల్లీ, తెలంగాణ బ్యూరో:
తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు తమ ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టే ప్రతి పెట్టుబడికి భద్రత కల్పించడంతోపాటు పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన విధానపరమైన నిర్ణయాలు, ప్రభుత్వ సహకారం, మౌలిక సదుపాయాలను అందించే బాధ్యతను తానే తీసుకుంటానని భరోసా ఇచ్చారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు తమ పెట్టుబడుల పరిమాణాన్ని రెట్టింపు చేయాలని, అందుకు అనుగుణంగా వృద్ధి, -మిగతా 3 లో





కివీస్‌పై మరో విజయానికి భారత్ గురి!

- నేడు భారత్--న్యూజిలాండ్ నాలుగో టీ20
- ఆక్లాండ్ వేదికగా ఆసక్తికర పోరు
- వరుస విజయాలతో జోరుమీదున్న టీమిండియా
- సిరీస్‌లో ఆధిక్యాన్ని మరింత పెంచుకోవడమే లక్ష్యం
- సొంతగడ్డపై పరువు నిలబెట్టుకునేందుకు కివీస్ పట్టుదల



నేడు పీఎం కిసాన్ 24వ విడత నిధుల విడుదల

- రైతుల ఖాతాల్లోకి రూ.18,680 కోట్లు!
- దేశవ్యాప్తంగా 9.34 కోట్ల రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం
- అర్హులైన ప్రతి రైతు ఖాతాలో రూ.2 వేల జమ
- గుజరాత్‌లో ప్రధాని మోదీ చేతుల మీదుగా నిధుల విడుదల
- సాగు పెట్టుబడులకు రైతులకు ఆర్థిక భరోసా



ఏపీ, తెలంగాణతో సహా ఆరు రాష్ట్రాల్లో సర్ గడువు పొడిగింపు

- ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణకు కొత్త షెడ్యూల్
- సవరించిన తేదీలను ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం
- ఏపీలో నవంబర్ 20 వరకు పరిశీలనకు అవకాశం
- తెలంగాణలో నవంబర్ 26 వరకు గడువు పొడిగింపు
- క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కారానికి అదనపు సమయం
- కొత్త ఓటర్ల నమోదు, వివరాల సవరణకు అవకాశం
- అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును కాపాడుకోవాలని ఈసీ సూచన

హైదరాబాద్, అక్టోబర్ 29,(మహా ప్రభ)
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియకు సంబంధించి సవరించిన నూతన షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) గురువారం విడుదల చేసింది. ఓటర్ల నమోదు, వివరాల సవరణ, ఎన్యుమరేషన్ ఫారాల సేకరణను సమర్థంగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఈ గడువును ఈసీఐ పొడిగించింది. ఏపీలో నవంబర్ 20 వరకు, తెలంగాణలోనూ నవంబర్ 26 వరకు గడువు పొడిగించింది. నవంబర్ 30న ఓటర్ల తుది జాబితా ప్రచురించనుంది. నవంబర్ 25వ తేదీ వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలకు ఈసీఐ అవకాశం కల్పించగా, వీటి పరిష్కారానికి డిసెంబర్ 15వ తేదీ వరకు గడువు ఇచ్చింది. డిసెంబర్ 22న ఓటర్ల తుది జాబితాను ప్రకటించనున్నట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. -మిగతా 3 లో



మల్లన్నసాగర్‌పై సర్కార్ కుట్ర

- రిజర్వాయర్ భద్రతను ప్రమాదంలోకి నెడుతున్నారని హరీశ్‌రావు ఆరోపణ
- కట్టకు 150 మీటర్ల దూరంలోనే భారీ పేలుళ్లపై ఆగ్రహం
- 400 మీటర్ల పరిధిలో బ్లాస్టింగ్ నిషేధ నిబంధనలు ఉల్లంఘించారని విమర్శ
- 20 మీటర్ల లోతున పేలుళ్లతో కట్ట అదురుతోందని ఆందోళన
- తిప్పారం గ్రామంలో ఇళ్లకు పగుళ్లు వచ్చాయని వెల్లడి
- అనుమతులు లేకుండా అర్ధరాత్రి పేలుళ్లు ఎవరి అండతో?: హరీశ్‌రావు
- బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలి.. ఏజెన్సీపై కేసులు పెట్టాలి
- బ్లాస్టింగ్ ప్రాంతాల పరిశీలన.. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి లేఖ

సిద్దిపేట, అక్టోబర్ 29,(మహా ప్రభ)
'మల్లన్నసాగర్ ప్రాజెక్టును కూల్చేందుకు రేవంత్ ప్రభు త్వం కుట్ర చేస్తున్నది. కట్టకు 150 మీటర్లలోనే అర్ధరాత్రి వేళ అక్రమ బ్లాస్టింగ్స్ జరుగుతున్నాయి. మూసీ సుందరీకరణ నీళ్ల కోసం ఎలాంటి అనుమతులు లేకుండానే కట్ట సమీపంలోనే 20 మీటర్ల లోతున అడ్డగోలు పేలుళ్లు చేస్తుండటంతో రిజర్వాయర్ కట్ట అదురుతున్నది. దీంతో సీపేజీ పెరుగుతున్నది. కట్టకు 400 మీటర్ల లోపు పేలుళ్లు జరపకూడదన్న ఇరిగేషన్ నిబంధనలను తుంగలో తొకి, 150 మీటర్ల దూరంలోనే భారీ బ్లాస్టింగ్స్ చేస్తుంటే ప్రభుత్వం ఏం చేస్తున్నది?' అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు ప్రశ్నించారు. -మిగతా 3 లో

దేశవ్యాప్తంగా వాతావరణ వైభత్సం!



- ఒకవైపు తుపాను వర్షాలు.. మరోవైపు వడగళ్ల ముప్పు
- తూర్పు, మధ్య భారతదేశంలో భారీ వర్షాలకు అవకాశం
- ఉత్తరాది రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల సూచన
- ఈదురుగాలులతో పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం
- అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వాతావరణ శాఖ సూచనలు



హింసాత్మక నిరసనల్లో పాల్గొంటే నో జాబ్

- ఉత్తరప్రదేశ్‌లో యోగి సర్కార్ సంచలన నిర్ణయం
- హింసాత్మక ఆందోళనల్లో పాల్గొనేవారికి ఉద్యోగ అనర్హత
- అభ్యర్థుల ప్రవర్తన పరిశీలన నిబంధనల్లో కీలక సవరణలు
- 21 ఏళ్లు నిండిన అభ్యర్థుల గత మూడేళ్ల ప్రవర్తనపై ఆరా
- ప్రభుత్వ వ్యతిరేక సంస్థల్లో సభ్యత్వంపైనా పరిశీలన
- నిరుద్యోగ యువతలో ఆందోళన రేకెత్తిస్తున్న కొత్త నిబంధనలు
- ప్రజాస్వామ్య హక్కులను అణచివేస్తున్నారంటూ ప్రతిపక్షాల మండిపాటు

తెలంగాణ I&PR అదనపు సంచాలకులుగా డి.ఎస్. జగన్ బాధ్యతల స్వీకరణ

- నూతన బాధ్యతలపై శుభాకాంక్షలు తెలిపిన నమస్తే మహాప్రభ చైర్మన్ నక్క రాజు
- తెలంగాణ I&PR శాఖలో అదనపు సంచాలకులుగా డి.ఎస్. జగన్ బాధ్యతల స్వీకరణ.
- నూతన బాధ్యతల సందర్భంగా శు భాకాంక్షలు తెలిపిన నక్క రాజు.
- ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో I&PR శాఖ పాత్ర కీలకం.
- డి.ఎస్. జగన్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష.

హైదరాబాద్ – అక్టోబర్ 29 – మహాప్రభ
తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ (I&PR) అదనపు సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన డి.ఎస్. జగన్‌కు నమస్తే మహాప్రభ





దినపత్రిక చైర్మన్ నక్క రాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు వ్యక్తం చేశారు.ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో సమాచార, పౌర సంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. డి.ఎస్. జగన్ తన నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

టపాసులను పూర్తిగా నిషేధించలేం : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, అక్టోబర్ 29,(మహా ప్రభ)

దీపావళి పండుగలో టపాసులను పూర్తిగా నిషేధించలేమని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. ప్రజలకు ఆనందం కలిగించే ఏ అంశాన్ని కూడా పూర్తిగా రూపుమాపలేమని.. కాకపోతే పండుగ సందర్భంగా వెలువడే కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపింది.టపాసుల వల్ల కలిగే కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఇప్పటికే అమల్లో ఉన్న చట్టాలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో పాటు కాలుష్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విరాట్ కోహ్లీ లాంటి ప్రముఖులను వినియోగించుకోవాలని ఢిల్లీ ప్రభుత్వానికి సూచించింది. కాలుష్యాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఢిల్లీ ప్రభుత్వం కోర్టుకు వెల్లడించింది.

పదేండ్ల వయసులోనే కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించాలి

-తద్వారా గుండె జబ్బుల ముప్పును ముందుగానే గుర్తించవచ్చు

-హెల్త్ సమ్మిట్‌లో నిపుణుల సూచన



న్యూఢిల్లీ, అక్టోబర్ 29,(మహా ప్రభ)

గుండె జబ్బులు పెద్దవారికే వస్తాయనుకుంటే పొరబడినట్లే.. చిన్నారులు, యువతలోనూ గుండె సమస్యలు బయటపడుతున్న నేపథ్యంలో పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపించాలని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ అశోక్ సేథ్ సూచించారు. పదేండ్ల వయసులో కొలెస్ట్రాల్ పరీక్షలు చేయించడం ద్వారా గుండె జబ్బుల ముప్పును ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు. గురువారం జరిగిన 'ఇండియా టుడే హెల్త్ సమ్మిట్-2026'లో ఈ విషయాలను వెల్లడించారు.ఫోర్టిస్ ఎస్కార్ట్స్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ డాక్టర్ అశోక్ సేథ్ మాట్లాడుతూ కొందరు యువకులు అకస్మాత్తుగా మరణిస్తున్నారని, వారికి చిన్నప్పటి నుంచే గుర్తించని గుండె సమస్యలు ఉన్నట్లు బయటపడుతున్నదన్నారు. భారతదేశంలో సంభవించే గుండెపోటు కేసుల్లో సుమారు 50 శాతం 50 ఏండ్లలోపు వారిలోనే నమోదవుతున్నట్లు తెలుస్తున్నదన్నారు. గత 15 ఏండ్లలో గుండె జబ్బులు 200 శాతం పెరిగినట్లు తెలిపారు. అంతర్గత అవయవాల చుట్టూ పేరుకునే కొవ్వు ఇన్సులిన్ నిరోధకత, మధుమేహం, ఇతర జీవక్రియ సంబంధిత సమస్యల ముప్పును పెంచుతుందని డాక్టర్ అశోక్ సేథ్ వివరించారు.

నేడు ఎన్‌వీఎస్-03 ఉపగ్రహ ప్రయోగం



న్యూఢిల్లీ, అక్టోబర్ 29,(మహా ప్రభ)

ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని ఈ నెల 30న శ్రీహరికోట నుంచి ప్రయోగించనున్నట్లు ఇస్రో చైర్మన్ నారాయణన్ గురువారం తిరుమలలో వెల్లడించారు. ఈ ప్రయోగం ద్వారా భారత నావిగేషన్ వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు. జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా అర్ధరాత్రి 11.51 గంటలకు ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించనున్నారు. భారత ప్రాంతీయ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్ సేవల కొనసాగింపు కోసం, తర్వాతి తరం నావిగేషన్ సిస్టం కోసం ఈ ఉపగ్రహాన్ని ప్రయోగిస్తున్నారు. ఇది ప్రస్తుతం ఉన్న ఎల్5, ఎస్ సిగ్నళ్లతో పాటు అదనంగా ఎల్1 సిగ్నల్ సేవలను అందిస్తుంది. భారత్ భౌగోళిక పరిధితో పాటు, సరిహద్దుల అవతల 1500 కిలోమీటర్ల వరకు ఈ నావిగేషన్ సిస్టమ్ కవర్ చేస్తుంది.

నేడు సీఈసీపై 'ప్రజా అభిశంసన'



న్యూఢిల్లీ, **అక్టోబర్ 29,(మహా ప్రభ)**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌పై ఈనెల 30న ఇండియా కూటమి నిర్వహించబోయే 'ప్రజా అభిశంసన' కార్యక్రమానికి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ అధ్యక్షత వహించనున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుండగా, పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తీర్మానం ఆమోదించడానికి ముందు ముగింపు ప్రసంగం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.

మ్యాథ్స్, సైన్స్‌లో ఫెయిలైనా టెన్త్ పాస్!

-2028 పదో తరగతి పరీక్షల్లో సీబీఎస్ఈ కొత్త విధానం

-నైపుణ్య సబ్జెక్టుతో ఉత్తీర్ణతకు అవకాశం



న్యూఢిల్లీ, అక్టోబర్ 29,(మహా ప్రభ)

2028లో జరిగే పదో తరగతి బోర్డు పరీక్షల విధానంపై సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) కీలక స్పష్టత ఇచ్చింది. పరీక్షల్లో విద్యార్థులు ఐదు తప్పనిసరి సబ్జెక్టులతోపాటు ఒక నైపుణ్య ఆధారిత సబ్జెక్టును ఎంచుకోవచ్చు. గణితం, సైన్స్ లేదా సాంఘిక శాస్త్రంలో ఫెయిలైనా.. అదనంగా ఎంచుకున్న స్కిల్ సబ్జెక్టులో ఉత్తీర్ణత సాధించడం ద్వారా పరీక్షలో పాస్ అయ్యే అవకాశం ఉంటుంది. ఈ విధానం ప్రస్తుతం తొమ్మిదో తరగతి (2026-27 విద్యాసంవత్సరం) చదువుతున్న విద్యార్థులకు వర్తిస్తుంది. వీరు 2028లో పదోతరగతి బోర్డు పరీక్షలకు హాజరవుతారు. ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ మార్పులు వర్తించవు.ఐదు సబ్జెక్టులకు బోర్డు పరీక్షలు

కొత్త విధానం ప్రకారం విద్యార్థులు రెండు భాషలు, గణితం, సైన్స్, సాంఘిక శాస్త్రం అనే ఐదు సబ్జెక్టులకు తప్పనిసరిగా బోర్డు పరీక్షలు రాయాలి. అయితే, మొత్తం తొమ్మిది తప్పనిసరి పాఠ్యాంశాలను అభ్యసించాల్సి ఉంటుంది. వీటిలో మూడో భాష, కళా విద్య, శారీరక విద్య, ఆరోగ్యం, వృత్తి విద్య కూడా ఉంటాయి.

నైపుణ్య విద్యకు రెండు మార్గాలు

వృత్తి విద్య తప్పనిసరి అయినప్పటికీ, విద్యార్థులు దాన్ని పూర్తి చేసేందుకు రెండు మార్గాలను ఎంచుకోవచ్చు. మొదటిది కౌశల్ వికాస్. దీన్ని ఎంచుకున్న వారికి పాఠశాల స్థాయిలో అంతర్గత మూల్యాంకనం నిర్వహిస్తారు. కనీసం 33 శాతం మార్కులు సాధిస్తే పాఠశాల ధ్రువీకరణ పత్రం అందజేస్తారు. రెండో మార్గంలో బోర్డు గుర్తించిన 22 నైపుణ్య సబ్జెక్టుల్లో ఒకదాన్ని ఎంచుకోవచ్చు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాటా సైన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫైనాన్షియల్ మార్కెట్స్, హెల్త్‌కేర్ వంటి అంశాలు ఈ జాబితాలో ఉంటాయి. ఈ సబ్జెక్టును ఎంచుకున్న విద్యార్థులు పదో తరగతిలో సంబంధిత బోర్డు పరీక్ష రాయాలి. ఉత్తీర్ణులైన వారికి మార్కుల జాబితాలో మార్కులు, గ్రేడ్లను నమోదు చేయడంతోపాటు, నేషనల్ స్కిల్స్ క్వాలిఫికేషన్స్ ఫ్రేమ్‌వర్క్(ఎన్ఎస్‌క్యూఎఫ్) కింద నైపుణ్య ధ్రువీకరణ పత్రం కూడా అందజేస్తారు. ఈ విధానం ద్వారా విద్యార్థులు సాధారణ పాఠ్యాంశాలతోపాటు వృత్తి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని బోర్డు భావిస్తున్నది.

కొన్ని పాఠ్యాంశాలకు మినహాయింపు

2026-27లో తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులకు 'ఇండివిడ్యూవల్స్ ఇన్ సొసైటీ' అనే అంతరశాస్త్ర పాఠ్యాంశం, కంప్యూటేషనల్ థింకింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మాడ్యూళ్లు పాఠ్య ప్రణాళికలో ఉండవని సీబీఎస్ఈ స్పష్టంచేసింది. అలాగే 2027-28లో పదో తరగతి చదివే ఈ బ్యాచ్‌కు ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ కూడా వర్తించదు. పాఠ్య ప్రణాళిక అమలు షెడ్యూల్‌కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు తెలిపింది. విద్యా, పరీక్షల విధానంపై ముందుగానే స్పష్టత ఇవ్వడం ద్వారా విద్యార్థులు పరీక్షలకే పరిమితం కాకుండా అర్థవంతమైన అభ్యాసంపై దృష్టిపెట్టేలా చేయడమే లక్ష్యమని బోర్డు వర్గాలు తెలిపాయి.

నిరసనను వాయిదావేసే ప్రసక్తే లేదు, ర్యాలీ నిర్వహించి తీరుతాం



న్యూఢిల్లీ, అక్టోబర్ 29,(మహా ప్రభ)

ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ను నిరసిస్తూ ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమాన్ని వాయిదావేసే ప్రసక్తేలేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టంచేశారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానం లో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ కొనసాగుతుందని చెప్పారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే తమ పోరాట లక్ష్యమని పేర్కొన్నారు.ఎన్నికల సంఘం చేపడుతున్న 'ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)' ప్రక్రియలో ఓట్ల చోరీ, అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈ నిరసనకు పిలుపునిచ్చింది. ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వ్యవహరించిన తీరుపై కూడా ఖర్గే విమర్శలు చేశారు. ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ ఈ అంశంపై తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. అన్ని ప్రతిపక్ష పార్టీలు తమకు మద్దతుగా ఉన్నాయని వెల్లడించారు. పండుగల సీజన్‌లో భారీ ర్యాలీ నిర్వహిస్తే ఢిల్లీలో వ్యాపార కార్యకలాపాలు దెబ్బతింటాయని పలు వ్యాపార సంఘాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ర్యాలీని మరో తేదీకి మార్చాలని రాహుల్‌గాంధీని కోరాయి. పెద్దఎత్తున జనసమీకరణ వల్ల వ్యాపార వాతావరణం దెబ్బతినడంతోపాటు తమ జీవనోపాధిపై ప్రభావం పడుతుందని వ్యాపారులు పేర్కొన్నారు. అయితే ఈ విజ్ఞప్తుల నేపథ్యంలోనూ నవంబర్ 1న నిరసన కొనసాగుతుందని ఖర్గే స్పష్టంచేశారు. మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా ప్రజలు పెద్ద సంఖ్యలో నిరసనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ మార్చ్ ఏ ఒక్క పార్టీకి సంబంధించినది కాదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటం, ఓట్ల చోరీని అడ్డుకోవడం, రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసమని అన్నారు. రాజకీయ భేదాలకు అతీతంగా విద్యార్థి సంఘాలు కూడా ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజాస్వామ్య స్వేచ్ఛలు, వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తంచేసే హక్కులు ముప్పును ఎదుర్కొంటున్నాయని ఆయన ఆరోపించారు.

హసీనా ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కుట్ర!

-2 రోజుల ముందే యూనస్‌తో విద్యార్థి నేతల రహస్య చర్చలు

-సహకరించిన ఏఎఫ్‌పీ జర్నలిస్టు

-యూనస్ మాజీ ప్రెస్ సెక్రటరీ సంచలన ఆరోపణలు



ఢాకా:అక్టోబర్ 29,(మహా ప్రభ)

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అధికార పీఠం నుంచి దింపే ప్రణాళిక ఆమె దేశం విడిచి పారిపోవడానికి రెండు రోజుల ముందే సిద్ధమైందని ఆ దేశ మాజీ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ మాజీ ప్రెస్ సెక్రటరీ షఫీకుల్ ఆలం సంచలన ఆరోపణలు చేశారు. 2024 ఆగస్టు 5న హసీనా దేశం విడిచివెళ్లకముందే విద్యార్థి నేతలు నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్‌ను తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం వహించాలని కోరినట్లు ఆయన వెల్లడించారు.ఈ మేరకు అక్టోబర్ 29న ఫేస్‌బుక్‌లో చేసిన పోస్టులో పలు కీలక విషయాలను తెలియజేశారు. విద్యార్థి నేతలకు, యూనస్‌కు మధ్య సంబంధాలు ఏర్పరచడంలో ఏజెన్స్ ఫ్రాన్స్-ప్రెస్(ఏఎఫ్‌పీ) జర్నలిస్టు ఖాదరుద్దీన్ షిహిర కీలక పాత్ర పోషించారని ఆలం పేర్కొన్నారు. అప్పట్లో ఆయన ఏఎఫ్‌పీ ఢాకా ఫ్యాక్ట్‌చెక్ బృందానికి సంపాదకునిగా పనిచేశారు. అధికార మార్పిడి గురించి కొద్దిమంది విశ్వసనీయ వ్యక్తులకు మాత్రమే తెలుసని ఆలం పేర్కొన్నారు. హసీనా భద్రతా వ్యవస్థకు ఈ పరిణామాల గురించి ఎలాంటి సమాచారం అందలేదన్నారు. విషయం బయటపడితే ఏఎఫ్‌పీ బృందం మొత్తం రహస్య నిర్బంధ కేంద్రంలో చిక్కుకునే ప్రమాదం ఉండేదన్నారు. అప్పటి ప్రభుత్వ హయాంలో సామూహిక హత్యలు, అపహరణలు జరిగాయని ఆయన ఆరోపించారు. షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన అనంతరం ఆగస్టు 8న యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. హసీనా పరారీని వీడియో తీసిన బంగ్లా మాజీ అధికారి అనుమానాస్పద మృతి

ఒక రోజు క్రితం అదృశ్యమైన బంగ్లాదేశ్ ఎయిర్‌ఫోర్స్ మాజీ అధికారి కేఎం తహసి శౌరీ అనుమానాస్పద స్థితిలో నదిలో శవమై కన్పించారు. డెయిలీ స్టార్ కథనం ప్రకారం.. విద్యార్థుల నిరసనతో అప్పటి ప్రధాని షేక్ హసీనా 2024, ఆగస్టు 5న దేశం వదిలి సైనిక హెలికాప్టర్‌లో పారిపోతున్న వీడియోను శౌరీయే రికార్డు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. అయితే తాను ఆ వీడియోను కేవలం షేర్ మాత్రమే చేశానని ఆయన అప్పట్లో పేర్కొన్నారు.

భవిష్యత్తులో డబ్బు దాచుకోవడం వృథా

-ఏఐతో అపారమైన సంపద

-ఎలాన్‌మస్క్ సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ అక్టోబర్ 29,(మహా ప్రభ)

కృత్రిమ మేధస్సు(ఏఐ), రోబోట్ల అభివృద్ధి వల్ల భవిష్యత్తులో ప్రపంచం అపారమైన సమృద్ధితో నిండిపోతుందని, అందువల్ల సుదూర భవిష్యత్తు కోసం డబ్బు పొదుపు చేయడం నిరర్థకమని ప్రముఖ వ్యాపారవేత్త, టెస్లా, స్పేస్ ఎక్స్ సంస్థల అధినేత ఎలాన్ మస్క్ అభిప్రాయపడ్డారు. ఏఐ సాంకేతికతలో పురోగతి వల్ల వస్తువులు, సేవలు విస్తృతంగా అందుబాటులోకి వస్తాయని ఆయన చాలాకాలంగా చెప్తున్నారు. భవిష్యత్తులో సమృద్ధి అపారంగా పెరిగిపోతుందనే ఆశతో ప్రస్తుతం తీసుకుంటున్న కొన్ని ఆర్థికపరమైన తప్పుడు నిర్ణయాలను సమర్థించుకోవచ్చా?అంటూ ఓ వినియోగదారుడు సరదాగా చేసిన వ్యాఖ్యకు మస్క్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. 'అత్యంత తెలివైన సాంకేతికతతో అపారమైన సమృద్ధి అందుబాటులోకి రానున్న నేపథ్యంలో సుదూర భవిష్యత్తు కోసం డబ్బు పొదుపు చేయడం నిరర్థకం' అని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు, మనుషుల ఆకారంలో ఉండే రోబోట్లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను పూర్తిగా మార్చగలవని ఆయన పలుమార్లు అభిప్రాయపడ్డారు. 2036 నాటికి డబ్బుకు ప్రాధాన్యం లేకుండా పోవచ్చని ఆయన అన్నారు. ఏఐ, రోబోట్లు ప్రజలు వినియోగించగలిగిన దానికంటే ఎక్కువ వస్తువులు, సేవలను ఉత్పత్తి చేయగలవని ఆయన వివరించారు.

మస్క్ ఎందుకు ఇలా భావిస్తున్నారు?

ప్రస్తుతం ప్రజలు ఆహారం, ఇండ్లు, రవాణా, వినోదం వంటి నిత్యావసరాలు, సేవల కోసం ప్రధానంగా డబ్బుపైనే ఆధారపడుతున్నారు. భవిష్యత్తులో ఏఐ, రోబోట్లు ఈ వస్తువులను ప్రజల అవసరాలకు మించి ఉత్పత్తి చేయగలిగితే, వాటి లభ్యత పెరిగి, ఖర్చులు తగ్గవచ్చని మస్క్ భావిస్తున్నారు. అప్పుడు నేటి సమాజంలో డబ్బుకు ఉన్న ప్రాధాన్యం గణనీయంగా తగ్గిపోవచ్చన్నది ఆయన వాదన.

భారత్‌ను తీవ్రంగా దెబ్బకొట్టనున్న ఎల్‌నినో..



న్యూఢిల్లీ

భారతదేశాన్ని ఎల్‌నినో తీవ్రంగా దెబ్బకొట్టనుందా..? ఎల్‌నినో కారణంగా పెరుగుతున్న అసాధారణ ఉష్ణోగ్రతలు రాబోయే నెలల్లో ప్రాణనష్టాన్ని పెంచనున్నాయా..? తాజా పరిశోధన ఆధారిత అంచనాలు ఈ ప్రశ్నలకు ఔననే సమాధానం ఇస్తున్నాయి. అమెరికా లోని షికాగో విశ్వవిద్యాలయానికి చెందిన 'క్లైమేట్ ఇంపాక్ట్ ల్యాబ్' రూపొందించిన న్యూ ట్రాకర్ ప్రకారం.. 2026 అక్టోబర్ నుంచి 2027 మార్చి నాటికి భారత్‌లో అధిక వేడి కారణంగా సాధారణస్థాయికి మించి సుమారుగా 55 వేల మరణాలు సంభవించే అవకాశం ఉన్నది. ఆ మరణాల్లో ఎక్కువ భాగం మార్చి నెలలోనే నమోదయ్యే ప్రమాదం ఉందని న్యూ ట్రాకర్ అంచనా వేసింది.ఇది వాతావరణ సమాచారం, ఉష్ణోగ్రతల అంచనాలు, గతంలో అధిక ఉష్ణోగ్రతలకు సంబంధించిన మరణాల మధ్య ఉన్న సంబంధాల ఆధారంగా రూపొందించిన నమూనా అంచనా మాత్రమే. వాస్తవంగా ఎంతమంది మరణిస్తారో ఈ అంచనా కచ్చితంగా వెల్లడించడం లేదు. కాగా, ఎల్‌నినో అంటే పసిఫిక్ మహాసముద్రంలోని మధ్య, తూర్పు ప్రాంతాల్లో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడంవల్ల సంభవించే ఓ పరిణామం. దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా గాలుల దిశ, వర్షపాతం, ఉష్ణోగ్రతల్లో మార్పులు వస్తాయి. ఈసారి ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండవచ్చని నిపుణులు భావిస్తున్నారు. ప్రపంచ వాతావరణ సంస్థ కూడా ఈ ఏడాది ఎల్‌నినో బలంగా ఉందని, డిసెంబర్‌లో గరిష్ఠస్థాయికి చేరే అవకాశం ఉందని హెచ్చరించింది. దీని ప్రభావాలు 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని అంచనా వేసింది. న్యూ ట్రాకర్ అంచనాల ప్రకారం.. అక్టోబర్ నుంచి వచ్చే ఏడాది మార్చి వరకు ప్రపంచవ్యాప్తంగా అధిక వేడి కారణంగా సాధారణ స్థాయికి మించి సుమారు 3.73 లక్షల మరణాలు సంభవించే అవకాశం ఉంది. ఈ ఆరు నెలల కాలంలో నైజీరియాలో 56 వేల మరణాలు, భారత్‌లో 55 వేల మరణాలు సంభవించవచ్చని అంచనా. ఇండోనేషియాలో 29 వేలు, బ్రెజిల్‌లో 19 వేల మరణాలు సంభవించే ప్రమాదం ఉందని న్యూ ట్రాకర్ పేర్కొన్నది. అయితే ఈ న్యూ ట్రాకర్ అంచనాలు మరణాలు తప్పనిసరిగా సంభవిస్తాయని చెప్పడంలేదు. ముందస్తు హెచ్చరికలు, తాగునీటి సదుపాయాలు, చల్లదనం కల్పించే కేంద్రాలు, బయట పనిచేసే కార్మికులకు రక్షణ, ఆరోగ్య సేవలను మెరుగుపరచడం ద్వారా ఈ ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని పరిశోధకులు సూచిస్తున్నారు.

చదువుకున్నవారే మోసపోతే ఎలా?



న్యూఢిల్లీ

డిజిటల్ అరెస్టు కేసులు పెరుగుతున్న అంశంపై సుప్రీంకోర్టు(ూబజూతీవఎవ జశీబతీ) ఆందోళన వ్యక్తం చేసింది.చదువుకున్నవారు మొబైల్ ఫోన్లలో ఎలా డిజిటల్ అరెస్టు అవుతున్నారని కోర్టు షాక్ వ్యక్తం చేసింది. ప్రజల్లో అవగాహన కల్పించినా ఎలా ఇలాంటి నేరాలు జరుగుతున్నాయని అత్యున్నత న్యాయస్థానం విస్మయానికి గురైంది. డిజిటల్ అరెస్టులపై సుమోటో కేసులో సుప్రీం వాదనలు విన్నది. ఈ నేపథ్యంలో సీజేఐ సూర్యకాంత్ స్పందిస్తూ.. అసలు ఈ బాధితులతో ఏం జరుగుతోంది, ఎలా బాధితులు ట్రాప్ అవుతున్నారని ఆయన వాదనల సమయంలో ఆందోళన వ్యక్తం చేశారు. చాలా బేసిక్ విషయం కూడా వాళ్లకు అర్థం కాదా, ఫోన్‌లో భయపెట్టి డిజిటల్ అరెస్టు చేస్తారా అని ఆయన అన్నారు.ప్రజల్లో ఏదో పొరపాటు జరుగుతోందని, అదేంటో దేవుడికే తెలియాలని, ప్రజాస్వామ్య దేశంలో ఫోన్ ద్వారా అరెస్టు అవుతున్నారంటే మీరేంటో ఆలోచిస్తున్నారా అని సీజేఐ అన్నారు. డిజిటల్ ఫ్రాడ్ కేసుల్లో బ్యాంకులు బాధ్యత తీసుకోవాలని, బాధితులకు నష్టపరిహారాన్ని చెల్లించాలన్నారు. కస్టమర్లకు బ్యాంకులు ఓ రక్షణకవచంలా ఉండాలన్నారు. పదవీవిరమణ చేసిన వ్యక్తి బ్యాంక్ అకౌంట్ నుంచి భారీ మొత్తంలో విత్‌డ్రా జరుగుతుంటే, ఎందుకు బ్యాంకులు జోక్యం చేసుకోవడం లేదని సీజేఐ నేతృత్వంలోని బెంచ్ ప్రశ్నించింది. అయితే అనుమానిత లావాదేవీలను బ్యాంకులు గుర్తిస్తున్నాయని, నేరాల జరగకుండా చర్యలు తీసుకుంటున్నాయని అటార్నీ జనరల్ ఆర్ వెంకటరమణి కోర్టులో తెలిపారు. ప్రజలతోనే ఏదో తప్పు ఉందని, దేవుడికే ఆ విషయం తెలియాలని, మీకు మీరు బాధితులవుతున్నారని, విద్యావంతులు ఫ్రాడ్‌కు గురవుతున్నారని తెలుసుకోవడం ఆందోళన కలిగిస్తోందని సీజేఐ అన్నారు.

కివీస్‌పై మరో విజయానికి భారత్ గురి!



ఆక్లాండ్:

న్యూజిలాండ్ గడ్డపై వరుస విజయాలతో దూసుకెళ్తున్న భారత క్రికెట్ జట్టు మరో కీలక సమరానికి సిద్ధమైంది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా శుక్రవారం ఆక్లాండ్ వేదికగా జరగనున్న నాలుగో మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో తలపడనుంది. ఇప్పటికే సిరీస్‌లో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించిన టీమిండియా మరో విజయంతో తన జైత్రయాత్రను కొనసాగించాలని పట్టుదలతో ఉంది. మరోవైపు సొంతగడ్డపై వరుస పరాజయాలతో ఒత్తిడిలో ఉన్న న్యూజిలాండ్ కనీసం ఈ మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలని భావిస్తోంది. దీంతో ఇరు జట్ల మధ్య పోరు ఆసక్తికరంగా మారనుంది. ఈ సిరీస్‌లో భారత బ్యాటర్లు అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటున్నారు. ప్రత్యర్థి బౌలర్లపై ఆరంభం నుంచే ఎదురుదాడికి దిగుతూ భారీ స్కోర్లు సాధిస్తున్నారు. ముఖ్యంగా పవర్‌ప్లే ఓవర్లలో వేగంగా పరుగులు రాబట్టడం, మధ్య ఓవర్లలో భాగస్వామ్యాలు నెలకొల్పడం భారత విజయాల్లో కీలకంగా మారింది. బౌలింగ్ విభాగం కూడా అవసరమైన సమయాల్లో వికెట్లు పడగొడుతూ జట్టుకు అండగా నిలుస్తోంది. ఇదే జోరును నాలుగో టీ20లోనూ కొనసాగించాలని భారత జట్టు భావిస్తోంది. ఆక్లాండ్‌లోని ఈడెన్ పార్క్ మైదానం బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే అవకాశముండటంతో మరోసారి భారీ స్కోర్లు నమోదయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. చిన్న బౌండరీలు బ్యాటర్లకు అనుకూలంగా మారే అవకాశమున్నప్పటికీ బౌలర్లు కచ్చితమైన లైన్, లెంగ్త్‌తో బంతులు సంధించాల్సి ఉంటుంది. మరోవైపు న్యూజిలాండ్ జట్టు ఈ మ్యాచ్‌ను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటోంది. గత మ్యాచ్‌ల్లో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుని భారత బ్యాటర్లను కట్టడి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. సొంత మైదాన పరిస్థితులను సద్వినియోగం చేసుకుని విజయాన్ని అందుకోవాలని ఆశిస్తోంది. ముఖ్యంగా ఆరంభ ఓవర్లలో భారత బ్యాటర్లను త్వరగా పెవిలియన్‌కు పంపగలిగితే మ్యాచ్‌పై పట్టు సాధించవచ్చని కివీస్ భావిస్తోంది. అయితే ఆత్మవిశ్వాసంతో ఉన్న భారత జట్టును నిలువరించడం ఆతిథ్య జట్టుకు సవాలుగా మారనుంది. సిరీస్‌లో మరో విజయాన్ని నమోదు చేయాలని భారత్, పరాజయాలకు అడ్డుకట్ట వేయాలని న్యూజిలాండ్ పట్టుదలతో ఉండటంతో నాలుగో టీ20 అభిమానులకు ఉత్కంఠభరిత పోరును అందించే అవకాశముంది.

హింసాత్మక నిరసనల్లో పాల్గొంటే నో జాబ్

లక్నో : ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు యూపీలోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం గట్టి షాక్ ఇచ్చింది. హింసాత్మక నిరసనల్లో పాల్గొని ప్రభత్వాన్ని మార్చడానికి ప్రయత్నించే వారిని, అలాంటి సంస్థల్లో సభ్యత్వం ఉన్న వారిని ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులుగా గుర్తిస్తామని చెప్పింది. ఈ మేరకు అభ్యర్థుల క్యారెక్టర్ వెరిఫికేషన్‌లో కీలక సవరణలు చేసింది.అభ్యర్థికి 21ఏండ్లు నిండిన తర్వాత అతని గత మూడేండ్ల ప్రవర్తనపై వెరిఫికేషన్ చేస్తారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు ఇచ్చే సంస్థల్లో సభ్యత్వం ఉన్నా, అలాంటి నిరసనల్లో పాల్గొన్నా అతన్ని అనర్హుడిగా ప్రకటిస్తారు. వివిధ శాఖలు, కార్పొరేషన్లు, బోర్డులు, స్థానిక సంస్థల్లో నేరుగా భర్తీ చేసే కొలువులపై ఈ ప్రభావం పడనుంది. ఈ నిర్ణయంపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని విమర్శించాయి.

తెలంగాణలో ప్రతి పెట్టుబడికీ నాదే గ్యారంటీ!

మొదటి తరువాయి

లాభాలను కూడా రెట్టింపు చేసుకునే అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. పెట్టుబడిదారులకు ఎదురయ్యే అడ్డంకులను తొలగించి, వ్యాపారాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రకటించారు. గురువారం న్యూఢిల్లీలో నిర్వహించిన 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' సన్నాహక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ దేశాల రాయబార కార్యాలయాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల ప్రతినిధులు, సీఐఐ సభ్యులు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ తెలంగాణలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకునేందుకు దేశవిదేశాల పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. తెలంగాణలో ఎంత పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారో ముందుగా ఒక సంఖ్యను నిర్ణయించుకుని, ఆ మొత్తాన్ని రెట్టింపు చేయాలని పారిశ్రామికవేత్తలకు సీఎం సూచించారు. అందుకు అనుగుణంగా ఆశిస్తున్న వృద్ధి రేటును, లాభాలను కూడా రెట్టింపు చేసుకోవాలని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అవసరమో నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. పెట్టుబడులకు భద్రత కల్పించడం, పరిశ్రమలు అభివృద్ధి చెందేలా చూడడం తన వ్యక్తిగత బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. పెట్టుబడిదారులకు సంరక్షకుడిగా ఉంటానని స్పష్టం చేశారు. వ్యాపార రంగంలో ప్రభుత్వ పెద్దలకంటే పారిశ్రామికవేత్తలకే ఎక్కువ అనుభవం ఉంటుందని, అందుకే వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు వచ్చానని వివరించారు. పారిశ్రామికవేత్తల నుంచి వచ్చే సూచనలను పరిశీలించి అవసరమైన వాటిని ప్రభుత్వ విధానాలుగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమల స్థాపన నుంచి విస్తరణ వరకు ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపుతుందని చెప్పారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026'లో పాల్గొనాలని పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. వికసిత్ భారత్--2047 లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్--2047 భవిష్యత్తు ప్రణాళికను రూపొందించినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ కీలక భాగస్వామిగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. 2047 నాటికి భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగితే అందులో తెలంగాణ వాటా కనీసం 10 శాతంగా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం దేశ స్థూల దేశీయోత్పత్తిలో తెలంగాణ వాటా సుమారు ఐదు శాతంగా ఉందని పేర్కొన్నారు. ఈ వాటాను రెట్టింపు చేసే దిశగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. 2034 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్లకు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే తమ లక్ష్యమని ప్రకటించారు. ఈ లక్ష్యాల సాధనకు పారిశ్రామికవేత్తల పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు ఎంతో అవసరమని వివరించారు. తెలంగాణ అభివృద్ధికి ఉపయోగపడే ఆలోచనలు, విధానపరమైన సూచనలను ప్రభుత్వానికి అందించాలని కోరారు. పెట్టుబడిదారుల సూచనలకు అనుగుణంగా పారిశ్రామిక విధానాల్లో అవసరమైన మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా సహకారం అందుతోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు కొనసాగుతున్నాయని చెప్పారు. దేశవ్యాప్తంగా ఏడు హైస్పీడ్ రైలు కారిడార్ల ఏర్పాటుకు కేంద్రం నిర్ణయించగా, వాటిలో మూడు హైదరాబాద్‌కు అనుసంధానం కానున్నాయని వెల్లడించారు. హైదరాబాద్--చెన్నై, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--పుణె మార్గాల్లో ఈ కారిడార్లు ఏర్పాటు కానున్నట్లు వివరించారు. ఈ ప్రాజెక్టులు కార్యరూపం దాల్చితే హైదరాబాద్ నుంచి ప్రధాన నగరాలకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లలో రెండు కొత్త విమానాశ్రయాల నిర్మాణానికి కూడా కేంద్రం సహకరిస్తోందని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ, నేవీ రాడార్ కేంద్రం సహా పలు అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర సహకారం అందుతోందని వివరించారు. రవాణా వ్యవస్థ బలోపేతంతో పరిశ్రమల విస్తరణకు, పెట్టుబడుల ఆకర్షణకు మరింత అనుకూలమైన పరిస్థితులు ఏర్పడతాయని అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామి నగరంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి ప్రకటించారు. చారిత్రక వైభవం, ఆధునిక మౌలిక సదుపాయాలు, సాంకేతిక నైపుణ్యం, మేధోసంపత్తి వంటి అంశాల్లో హైదరాబాద్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా న్యూయార్క్, లండన్, టోక్యో, సియోల్, దుబాయ్ వంటి నగరాలతో పోటీపడే స్థాయికి హైదరాబాద్‌ను తీసుకెళ్లేందుకు ప్రణాళికలు అమలు చేస్తున్నామని వివరించారు. ఐటీ, ఔషధ, జీవశాస్త్ర, రక్షణ, అంతరిక్ష, తయారీ రంగాల్లో తెలంగాణకు ఉన్న అవకాశాలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు పెరగాలంటే భారీ పెట్టుబడులు రావాలని, పరిశ్రమలు విస్తరించాలని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి ప్రయాణంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఐఐ తెలంగాణ చైర్మన్ ఎం. గౌతమ్‌రెడ్డి, సీఐఐ అధ్యక్ష పదవికి ఎంపికైన భారత్ బయోటెక్ ఎండీ సుచిత్రా కె. ఎల్లా ప్రసంగించారు. రాష్ట్ర మంత్రులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, మహమ్మద్ అజారుద్దీన్, పలువురు ప్రజాప్రతినిధులు, పారిశ్రామిక దిగ్గజాలు, వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేడు పీఎం కిసాన్ 24వ విడత నిధుల విడుదల



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం దీపావళి సందర్భంగా ఆర్థిక భరోసా కల్పించేందుకు సిద్ధమైంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద 24వ విడత నిధులను శుక్రవారం విడుదల చేయనుంది. ఈ విడతలో దేశంలోని సుమారు 9.34 కోట్ల రైతు కుటుంబాలకు రూ.18,680 కోట్ల ఆర్థిక సాయాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. అర్హులైన ప్రతి రైతుకు రూ.2 వేల చొప్పున అందనున్నాయి. గుజరాత్‌లోని బనాస్‌కాంతా జిల్లా భిల్డీలో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నిధులను విడుదల చేయనున్నట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. రైతులకు వ్యవసాయ పెట్టుబడి అవసరాలను తీర్చడంతోపాటు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొంది. పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన రైతు కుటుంబాలకు ఏటా రూ.6 వేల ఆర్థిక సాయాన్ని మూడు విడతల్లో అందిస్తున్నారు. ప్రతి నాలుగు నెలలకు రూ.2 వేల చొప్పున నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఇతర వ్యవసాయ అవసరాల కోసం రైతులు ఈ నిధులను వినియోగించుకునే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులకు సాగు సమయంలో అవసరమైన పెట్టుబడిని సమకూర్చడంలో ఈ ఆర్థిక సాయం ఉపయోగపడుతుందని కేంద్రం భావిస్తోంది. రైతుల ఖాతాల్లోకి నేరుగా నగదు బదిలీ చేయడం ద్వారా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా లబ్ధి చేకూరుతుందని అధికారులు పేర్కొంటున్నారు. పథకం ప్రయోజనాలు పొందేందుకు రైతులు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవడంతోపాటు తప్పనిసరి ఎలక్ట్రానిక్ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. భూమి రికార్డులు, లబ్ధిదారుల వివరాల్లో వ్యత్యాసాలు ఉన్నట్లయితే నిధుల జమలో ఆలస్యం జరిగే అవకాశముందని అధికారులు సూచిస్తున్నారు. రైతులు తమ అర్హత, లబ్ధిదారుల స్థితి, చెల్లింపుల వివరాలను పీఎం కిసాన్ అధికారిక పోర్టల్ ద్వారా తెలుసుకోవచ్చు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం, రైతుల ఆదాయానికి అదనపు మద్దతు కల్పించడం, సాగు ఖర్చుల భారాన్ని కొంతవరకు తగ్గించడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. తాజాగా విడుదల చేయనున్న రూ.18,680 కోట్లతో కోట్లాది రైతు కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరనుందని వెల్లడించింది.

దేశవ్యాప్తంగా వాతావరణ బీభత్సం!



న్యూఢిల్లీ:

దేశవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు అనూహ్యంగా మారుతున్నాయి. ఒకవైపు తుపాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తుండగా, మరోవైపు ఉత్తరాది రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులు, వడగళ్ల వాన ముప్పు పొంచి ఉంది. తూర్పు, మధ్య భారతదేశంలోని పలు ప్రాంతాల్లో తుపాను ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా బిహార్, జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాల తీవ్రత పెరిగే అవకాశముంది. మరోవైపు ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో వాతావరణంలో ఆకస్మిక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముండగా, మరికొన్ని ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులతోపాటు వడగళ్ల వాన పడే ప్రమాదముందని వాతావరణ నివేదికలు సూచిస్తున్నాయి. ఈ పరిస్థితులు వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే అవకాశముందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పంట కోతలు, వ్యవసాయ పనులు కొనసాగుతున్న ప్రాంతాల్లో అకాల వర్షాలు రైతులకు ఇబ్బందులు కలిగించే ప్రమాదముంది. బలమైన గాలులతో చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోయే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. భారీ వర్షాలు కురిసే ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదముందని, రహదారులపై నీరు నిలిచిపోవడంతో రవాణాకు అంతరాయం ఏర్పడవచ్చని హెచ్చరిస్తున్నారు. ఉరుములు, మెరుపులు సంభవించే సమయంలో చెట్ల కింద, బహిరంగ ప్రదేశాల్లో నిలబడకూడదని, అవసరం లేకుండా బయటకు వెళ్లవద్దని సూచిస్తున్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను పరిశీలించిన తర్వాతే పంట కోతలు, ఎరువులు, పురుగుమందుల పిచికారీ వంటి వ్యవసాయ పనులు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయక చర్యలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులు పేర్కొంటున్నారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఆకస్మిక మార్పుల నేపథ్యంలో ప్రజలు సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే నిర్ధారణలేని సమాచారాన్ని నమ్మకుండా భారత వాతావరణ శాఖ విడుదల చేసే అధికారిక హెచ్చరికలను అనుసరించాలని సూచిస్తున్నారు.

ఏపీ, తెలంగాణతో సహా ఆరు రాష్ట్రాల్లో సర్ గడువు పొడిగింపు

మొదటి తరువాయి

ఆయా రాష్ట్రాల ప్రధాన ఎన్నికల అధికారుల(సీఈఓ) విజ్ఞప్తులు, రాజకీయ పార్టీల అభ్యర్థనలను పరిశీలించిన కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నూతన షెడ్యూల్ ప్రకారం ప్రజలకు, కొత్త ఓటర్లకు దరఖాస్తులు సమర్పించడానికి అదనపు సమయం లభించింది. క్లెయిమ్స్‌లు, అభ్యంతరాల స్వీకరణ ప్రక్రియకు ఈసీ ఈ పొడిగించిన గడువును కల్పించింది. గ్రామాలు, పట్టణాల్లో బూత్ స్థాయి అధికారులు(బీఎల్ఓ) ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన అర్హులైన పౌరుల వివరాలను నమోదు చేయడంతో పాటు, సీనియర్ సిటిజన్లు, దివ్యాంగులకు అవసరమైన సహాయం అందిస్తారని అధికారులు వెల్లడించారు. పొడిగించిన గడువు ప్రకారం స్వీకరించిన క్లెయిమ్స్‌లు, అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయి పరిశీలన జరిపి పరిష్కరించనున్నారు. అర్హత కలిగిన ఓటర్లందరూ ఈ పొడిగించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పేర్లను సరిచూసుకోవాలని ఎన్నికల సంఘం విజ్ఞప్తి చేసింది.

మల్లన్నసాగర్‌పై సర్కార్ కుట్ర

మొదటి తరువాయి

బ్లాస్టింగ్ ధాటికి కిలోమీటర్ దూరంలోని తిప్పారం గ్రామంలో ఇండ్లు నెర్రెలు బారినట్టు తెలిపారు. పనులు ఆపాలని ఇరిగేషన్ అధికారులు లేఖ రాసినా బేఖాతరు చేసిన జలమండలి అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. పోలీస్, రెవెన్యూ అధికారులను అడిగితే తామెవరికీ అనుమతులు ఇవ్వలేదని చెప్పారని తెలిపారు. అర్ధరాత్రి వేళ ఈ దొంగ బ్లాస్టింగ్స్ ఎవరి అండతో జరుగుతున్నాయి? అని ప్రశ్నించారు. తక్షణమే అక్రమ బ్లాస్టింగ్స్ ఆపి, బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని కోరారు. గురువారం సిద్దిపేట జిల్లా తిప్పారం గ్రామం వద్ద మల్లన్నసాగర్ రిజర్వాయర్ కట్ట సమీపంలో పైప్‌లైన్లు, పంప్‌హౌస్ నిర్మాణం కోసం జలమండలి అనధికారికంగా భారీ బ్లాస్టింగ్స్ చేపడుతున్న ఘటనా స్థలాలను తిప్పారం గ్రామస్తులు ఫిర్యాదుతో హరీశ్‌రావు గురువారం పరిశీలించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎర్రోళ్ల శ్రీనివాస్, బకి వెంకటయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, తిప్పారం గ్రామస్తులతో కలిసి రిజర్వాయర్ కట్టను, అక్రమ బ్లాస్టింగ్స్ జరుగుతున్న ప్రాంతాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ పేలుళ్ల ఘటనపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

ఇది గ్లోబల్ సమ్మిట్ కాదు.. గోబెల్ సమ్మిట్!

మొదటి తరువాయి

దుయ్యబట్టారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టును తక్షణం నిలిపివేసి, ఆ నిధులను రైతాంగ సంక్షేమం కోసం వాడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరువు తాండవిస్తుంటే, సీఎం గ్లోబల్ సమ్మిట్ అంటూ హడావుడి చేస్తున్నారని, ఇది గ్లోబల్ సమ్మిట్ కాదు... గోబెల్ సమ్మిట్ అని విమర్శించారు. క్రాప్ హాలీడే, పవర్ హాలీడే, పారిశ్రామిక హాలీడేలు ప్రకటిస్తున్ననసీఎం రేవంత్ రెడ్డికి ప్రజలు హాలీ డే ప్రకటిస్తే దరిద్రం వదులు తుందని కేటీ ఆర్ దుయ్యబట్టారు. కన్నెపల్లి పంపు హౌస్ ఆన్ చేసి నీటిని ఎత్తి పోసే అవకాశాలున్నా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోనే నీటి ఎద్దడి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు.

మూసీ సుందరీకరణ నిలిపివేయాలి

మూసీ సుందరీకరణ పేరుతో చేపట్టిన ప్రాజెక్టును వెంటనే నిలిపివేసి, ఆ రూ.లక్షన్నర కోట్లతో రాష్ట్రంలోని 7లక్షల మంది రైతులకు ఎగ

గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-మండలంలో పర్యటించిన షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్



గాంధారి: అక్టోబర్ 29 (మహాప్రభ)

గిరిజనుల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వారి హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని షెడ్యూల్డ్ తెగల కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ సూచించారు.గురువారం గాంధారి మండలంలో పర్యటించిన ఆయన సేవాలాల్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ప్రాంతాల్లోని సమస్యలు, తండాల అభివృద్ధి, గిరిజనులకు ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరు తదితర అంశాలపై చర్చించారు.అనంతరం వివిధ తండాల్లో పర్యటించి, స్థానిక ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తండాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సంబంధిత ప్రాంతాలను పరిశీలించారు. గిరిజన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, డీఆర్‌డీఓ దామోదర్ రెడ్డి, డీపీఓ మురళి, సీఈఓ చందర్ నాయక్, ఎంపీడీవో రాజేశ్వర్, తహసీల్దార్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

దేవరకద్రలో ఘనంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ..

- మున్సిపల్ చైర్‌పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి చేతుల మీదుగా అందజేత

-పేద ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు కార్డుల అందజేత

-కొత్త రేషన్ కార్డులతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు.. దేవరకద్రలో ఉత్సాహంగా సాగిన పంపిణీ కార్యక్రమం



దేవరకద్ర, నియోజకవర్గం అక్టోబర్ 29 మహాప్రభ

దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన నిరుపేద కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు (ఎమ్మెల్యే) జి. మధుసూదన్ రెడ్డి ప్రత్యేక ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలోని సుమారు 100 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఇన్నాళ్ళుగా కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాల చేతికి స్మార్ట్ కార్డులు అందడంతో వారి మొహాల్లో చిరునవ్వులు వెలిశాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కొండ దమయంతి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలోని పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. అర్హత ఉండి ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరంగా ఉండకూడదనే ఉద్దేశంతోనే పారదర్శకంగా ఈ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలన్నీ ఇకపై ఈ స్మార్ట్ కార్డుల ద్వారా మరింత సులువుగా లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బందితో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మెదక్ జిల్లా లోని అన్ని మండలను కరువు మండలాలుగా ప్రకటించాలి

-తెలంగాణ రైతు రక్షణ సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ జిల్లా కమిటీ సభ్యులు



శివ్వంపేట అక్టోబర్ 29(మహా ప్రభ)

మెదక్ జిల్లా కలెక్టర్ కి రాష్ట్రంలో మెదక్ జిల్లాలో కరువు మండలాలుగా ఏకైక ఒకే మండలం మనోహరాబాద్ మండల్ ప్రకటించడశీ తో పాటు మెదక్ జిల్లా అన్ని మండలాలు కరుమ మండలాలుగా ప్రకటించాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు పసల్ బీమా పథకాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పంట ఫసల్ బీమా పథకాన్ని అమలు చేసి ఉంటే ఈ టైం లో రైతుకు భరోసాగా ఉండేదని మైసయ్య యాదవ్ కలెక్టర్ కోరారు కలెక్టర్కు వివరించారు దాని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఫసల్ బీమా పథకాన్ని రైతుకు భరోసాగా ఉంటాదని కలెక్టర్ వివరించారు నవంబర్ మొదటి వారంలో జిల్లాలో అన్ని మండలాల గ్రామపంచాయతీ వారీగా రైతులకు గ్రామసభలు నిర్వహించాలని మెసేజ్ యాదవ్ కలెక్టర్ కోరారు వరి పంట కాకుండా ఇతర పంటలకు అవగాహన కల్పించాలని ఇతర పంటలు విత్తనాలు సబ్సిల్లో ప్రభుత్వం అందించాలని కలెక్టర్ వివరించారు దానికి కలెక్టర్ సరే అని స్పందించాలి అన్ని గ్రామ పంచాయతీలో అవగాహన సదస్సులు నవంబర్లో ఏర్పాటు చేస్తామని కలెక్టర్ అన్నారు మెదక్ జిల్లా అన్ని మండలాలు కరువు మండలాలుగా ప్రకటించడానికి రెండో విడతలో మెదక్ జిల్లా కరువు జిల్లాగా ప్రకటించాలని కలెక్టర్ ను కోరారు ఈ సమావేశంలో తెలంగాణ రైతు రక్షణ సమితి అధ్యక్షులు అక్క మొల్ల మైసయ్య యాదవ్ జిల్లా ఉపాధ్యక్షులు అంతం గారి వెంకటేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాల చంద్రశేఖర్ కార్యదర్శి చండం నరేందర్ పెద్ద కొల్ల మల్లేష్ ఎల్లం యాదవ్ పరశురాములు నారాయణ రైతులు పాల్గొన్నారు

మెదక్ జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులపై జాతీయ ఎస్సీ కమిషన్ కు డిబిఎఫ్ ఫిర్యాదు.



మెదక్ అక్టోబర్ 29,(మహా ప్రభ)

మెదక్ జిల్లాలో బతుకమ్మ దసరా పండుగ ఉత్సవాలలో దళితులపై వరుసగా దాడులు చేసిన నిందితులను ఎస్సీ ఎస్టీ అత్యాచార కేసులలో కఠినంగా శిక్షించి దళితులకు రక్షణ కల్పించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ గురువారం నాడు జాతీయ ఎస్సీ కమిషన్,రాష్ట్ర కమిషన్ కు ఫిర్యాదు చేశారు . ఈ సందర్భంగా డి.బి.ఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి కుతవేటు దూరంలో ఉన్న మెదక్ జిల్లాలో బతుకమ్మ దసరా ఉత్సవాలలో మనోహరాబాద్ మండలం కొనా యిపల్లి(జూ) కుచారం, తుప్రాన్ మండలం కిష్టాపూర్, శివ్వంపేట్ మండలం నవాబ్ పేట్, హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో బతుకమ్మ, దసరా ఉత్సవాల సందర్భంగా దళితులపై దాడులు, దౌర్జన్యాలు జరిగాయన్నారు. మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొనయిపల్లి పి టీ గ్రామంలో డప్పులు కొట్టేందుకు కనీస వేతనం ఇవ్వాలని అడిగిన పాపానికి గ్రామ సర్పంచ్ మన్నే కళ్యాణ్ వారీ అనుచరులు ముకుమ్మడిగా 30 మంది దళితులపై దాడి చేసి గాయపర్చారని, అడ్డుగా వెళ్లిన మహిళలను సైతం దూషిస్తూ దాడి చేశారన్నారు..సర్పంచ్ వారీ అనుచరులు చేసిన దాడిలో విధి నిర్వహణలో ఉన్న ముగ్గురు గ్రామ పంచాయతీ కార్మికులకు తీవ్ర గాయాల పాలయ్యారని తెలిపారు . నేరానికి అనుగుణంగా పోలీసులు కేసులు నమోదు చేయకుండా నామమాత్రంగా కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారని,.ఖీఅతీ అశీ287/2026 మనోహరాబాద్ పోలీస్ స్టేషన్) ఎఫ్ ఐ ఆర్ ను ఆల్టరేషన్ చేసి హ త్యాయత్నం కేసు నమోదు చేసి నిందితుడైన గ్రామ సర్పంచ్ మన్నే కళ్యాణ్ తదితరులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ని కుచారం గ్రామంలో దళిత సర్పంచ్ బతుకమ్మ ఉత్సవాల కోసం ఏర్పాట్లు చేస్తే గ్రామానికి చెందిన ఆధిపత్య వర్గాలు దళిత సర్పంచ్ ఏర్పాటు చేసిన స్థలంలో మేము ఎందుకు బతుకమ్మ ఆడాలి అని మేము అక్కడ బతుకమ్మ ఆడక పోవడం అంటే దళిత సర్పంచ్ పట్ల కులవివక్షత పాటించడమేనని తెలిపారు. దళిత సర్పంచ్ బతుకమ్మ ఏర్పాట్లు చేస్తే ఎందుకు ఆడుకోరని నిలదీసిన పాపానికి దళిత సర్పంచ్ భర్త రఘు పై ఆరుగురు దాడి చేసి కులం పేరుతో దూషించారని,ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినప్పటికీ నేటికీ నిందితులను అరెస్ట్ చేయలేదన్నారు.(Fir no 289/2026.)

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

హవేలి గణపురం పోలీస్ స్టేషన్ కేంద్రంలో దళితులు బతుకమ్మ ఆడుకుంటే అడ్డుకొని దాడి చేసి తిరిగి దళితులపైనే అక్రమ కేసులు బనా యించారని,.ఖీఅతీ అశీ 231/2026 అక్రమ కేసులు వేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా దళితులను కులం పేరుతో దూషించిన అంగన్వాడి టీచర్ వడ్ల వాణి నీ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో(ఖీఅతీ అశీ232/2026) అరెస్ట్ చేయాలని,ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి కుల వివక్ష పాటించినందున ఆమెను ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. తుప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో గత సంవత్సరం బతుకమ్మ ఉత్సవాల్లో దళిత మహిళలు పాల్గొంటే గ్రామనికి చెందిన అగ్రకులాల వాళ్ళు అడ్డుకున్నారని,. ఈ సంవత్సరం కూడా దళిత మహిళలు బతుకమ్మ ఉత్సవాలు జరపడాన్ని జీర్ణించుకోలేని అగ్రకులాల వాళ్ళు దళితులను సాంఘిక బహిష్కరణ చేశారని తెలిపారు.

శివ్వంపేట్ మండలం నవాబ్ పేట్ గ్రామంలో బతుకమ్మ ఊరేగింపు సందర్భంగా గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, హరి గౌడ్, రవి గౌడ్ లు దళితులైన, చంది సాయిలు ఆయన కుమారుడు చంది సన్నీ ల పై ఆకారణంగా దాడి చేసి కులం పేరుతో దూషించి హ త్యాయత్నానికి పాల్పడ్డారన్నారు .సన్నీ కుమార్ గొంతు పిస్కుడంతో గొంతుకు తీవ్రమైన గాయాలు అయినప్పటికీ పెట్టకుండా పోలీసులు నామ మాత్రం కేసులు పెట్టారన్నారు.(ఖీఅతీ అశీ 241/2026) ఈ ఎఫ్ ఐ ఆర్ ను ఆల్టరేషన్ చేసి హత్యాయత్నం కేసు గా మార్చి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.జిల్లాలో జరిగిన ఘటనల్లో పోలీసుల నిరక్షంగా వ్యవహరించారని . దాడికి గురైన బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు, నిందితులకు వత్తాసు పలుకుతున్నారనీ ఆరోపించారు . కో నాయిపల్లి, నవాబ్ పేట్ గ్రామాల్లో దాడికి గురైన దళితులపైనేనే పోలీసులు కౌంటర్ కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు. దళితులు ఇచ్చిన పిటిషన్ లు ఆధారంగా కేసు నమోదు చేయాల్సిన పోలీసులు, నిందితులకు అనుకూలంగా పిటిషన్స్ రాయించుకుని కేసులు పెట్టడం జరిగిందన్నారు.నవాబ్ పేట్ గ్రామంలో పిటిషన్ ఇచ్చిన 7 రోజుల తరువాత కేసు నమోదు చేయడం అనేక అనుమానాలకు తా విస్తుందన్నారు మెదక్ జిల్లాలో జరిగిన ఘటనలపై సమగ్ర విచారణ జరపాలని, అట్రాసిటీ కేసుల్లో నిర్లక్ష్యం వహించిన మనోహరాబాద్ శివ్వంపేట్ ఎస్ఐలను లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వారి పేట లింగన్న, రాజన్న రాము తదితరులు పాల్గొన్నారు. దళిత బహుజన ఫ్రంట్ ఫిర్యాదుకు స్పందించిన జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ డాక్టర్ సునీల్ కుమార్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలకు నోటీసులు జారీచేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని శంకర్ తెలిపారు.

I&PR Additional Director డి.ఎస్. జగన్‌కు నమస్తే మహాప్రభ ఛైర్మన్ నక్క రాజు ఘన సన్మానం





హైదరాబాద్ – అక్టోబర్ 30 – మహాప్రభ

తెలంగాణ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ I&PR Additional Director గా బాధ్యతలు స్వీకరించిన డి.ఎస్. జగన్ ని నమస్తే మహాప్రభ దినపత్రిక ఛైర్మన్ నక్క రాజు ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా నక్క రాజు డి.ఎస్. జగన్ కి పుష్పగుచ్ఛం అందజేసి, నూతన బాధ్యతల్లో ఆయన మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య సమాచార వారధిగా నిలిచే సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రజలకు ప్రభుత్వ విధానాలు,అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల సమాచారాన్ని చేరవేయడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.డి.ఎస్. జగన్ పదోన్నతి, నూతన బాధ్యతల స్వీకరణ సందర్భంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమాచార వ్యవస్థ మరింత సమర్థవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రజని వాయిస్ బడే సాబ్,సమాచార యోగి పాలోజు కృష్ణమాచారి, మహాప్రభ రాయరపు మహేష్,శివతో పాటు నమస్తే మహాప్రభ దినపత్రిక ప్రతినిధులు, రిపోర్టర్లు పాల్గొని అభినందనలు తెలిపారు.

సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు విస్తృత ప్రచారం

-దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా సమన్వయంపై ప్రత్యేక సమావేశం



మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం: అక్టోబర్ 29 మహాప్రభ మహబూబ్‌నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఛైర్మన్ పెట్టం నవీన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గ స్థాయిలో పార్టీ సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేయడం, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు చేరవేయడంతో పాటు, పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలను విస్తృతంగా ప్రచారం చేయడంపై దిశానిర్దేశం చేశారు. మారుతున్న సమాచార వ్యవస్థలో సోషల్ మీడియా ప్రాధాన్యతను గుర్తిస్తూ, ప్రజలకు చేరువయ్యేలా సమాచారాన్ని సమర్థవంతంగా అందించడం, మండలాల వారీగా కోఆర్డినేటర్ల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై చర్చించారు. దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు డిజిటల్ వేదికల ద్వారా మరింత విస్తృత ప్రచారం కల్పిస్తూ, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో సోషల్ మీడియా విభాగం క్రియాశీలక పాత్ర పోషించాలని ఈ సమావేశం ద్వారా దిశానిర్దేశం చేశారు. పార్టీ సమాచారాన్ని ప్రజల్లోకి వేగంగా తీసుకెళ్లడంతో పాటు, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకోవాల్సిన అవసరాన్ని నాయకులు వివరించారు. ఈ సమావేశం ద్వారా దేవరకద్ర నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగాన్ని మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు, పార్టీ కార్యక్రమాలకు విస్తృత ప్రజా ప్రచారం కల్పించేందుకు సమన్వయంతో పనిచేయడంపై దృష్టి సారించారు.

రీ సర్వేపై ఎలాంటి అపోహలొద్దు

---జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.



మెదక్ జిల్లా -29అక్టోబర్ (మహాప్రభ).

రీ సర్వే పై గ్రామ ప్రజలకు ఎలాంటి అపోహలు వద్దని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ గ్రామ ప్రజలకు సూచించారు. టేక్మాల్ మండలంలోని ఏక్లాస్ పూర్ గ్రామంలో నిర్వహించిన భూభారతి భూముల రీ సర్వే గ్రామసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. మీ గ్రామంలో నిర్వహించబోయే భూభారతి రి సర్వే గురించి ఎలాంటి అపోహలు వద్దన్నారు. రీ సర్వే వల్ల గ్రామంలోని భూములకు పటిష్టంగా హద్దులు నిర్ణయించబడుతుందన్నారు. గ్రామంలో ఉన్న 718 ఎకరాల్లో సర్వే నిర్వహించి ఎలాంటి భూ సమస్యలు ఉన్న 60 రోజుల ముందు నోటీసులు ఇచ్చి పరిష్కరిస్తామని గ్రామస్తులకు తెలిపారు. ముందుగా గ్రామ సరిహద్దులు , గ్రామకంఠం, ఫారెస్ట్, అసైన్డ్, చెరువు,కుంట భూముల అనంతరం పట్టా భూములను సర్వే నిర్వహించి భూ తగాధాలు లేకుండా తీర్చిదిద్దుతామన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి రి సర్వే మంచి కార్యక్రమం అని తెలిపారు. స్థానిక ప్రజల సహకారంతో గ్రామంలో ఉన్న భూమిని రీసర్వే నిర్వహించి రైతులకు అండగా ఉంటామన్నారు.ఏ,డి సర్వే కిషన్ మాట్లాడుతూ.. గ్రామంలో వారం రోజుల్లో ఈ సర్వే ను ప్రారంభిస్తామని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలకాలన్నారు. ప్రతి భూకమతానికి పక్కాగా హద్దులు నిర్ధారించడానికి రీసర్వే అన్నారు.ఆర్ డి వో రమాదేవి మాట్లాడుతూ.. రీ సర్వే గురించి ఎలాంటి సమస్యలున్న అధికారులు పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్, తులసీరామ్ సర్పంచ్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సంజీవని హాస్పిటల్ వైద్య సిబ్బందితో ఎమ్మెల్సీ ఓటు నమోదు చేయించిన డా. పంబాల పర్వతాలు



దేవరకొండ అక్టోబర్ 29(మహా ప్రభ)

వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీ రాంరెడ్డి సర్వోత్తమరెడ్డి గెలుపే లక్ష్యంగా, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. పంబాల పర్వతాలు ఆధ్వర్యంలో గురువారం దేవరకొండ పట్టణంలోని సంజీవని హాస్పిటల్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు, వైద్య సిబ్బందిని కలిసి పట్టభద్రుల ఓటు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించి, అర్హులైన పట్టభద్రులతో ఓటు నమోదు చేయించారు. ఈ సందర్భంగా డా. పంబాల పర్వతాలు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, సమాజ భవిష్యత్తును నిర్ణయించే ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన అన్నారు. ముఖ్యంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును వినియోగించుకునే దిశగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పౌరుడికి బాధ్యత ఉందని, ఓటు హక్కు వినియోగం ద్వారా ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేయవచ్చని ఆయన తెలిపారు. విద్యావంతులు, ఉద్యోగులు, వైద్యులు, ఇతర వృత్తి నిపుణులు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, అర్హులైన ఇతర పట్టభద్రులకు కూడా ఓటు నమోదు ప్రాముఖ్యతను వివరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది రమేష్, ప్రసాద్, సురేష్, శివ, రమేష్, శ్వేత, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్ పెద్ద చెరువులో యువకుడు మృతి చెందిన కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

-ఎస్ఐ వి గంగరాజు



తూప్రాన్ అక్టోబర్ 29,(మహా ప్రభ)

తూప్రాన్ పట్టణంలోని పెద్ద చెరువులో నీటిలో మునిగి సుబ్రహ్మణ్యం (అలియాస్ మున్నా) మృతి చెందిన ఘటనకు సంబంధించి, మృతుడి తల్లి కళ్లెం శ్యామల ఇచ్చిన ఫిర్యాదు మేరకు తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. దర్యాప్తులో భాగంగా, మృతుడు సుబ్రహ్మణ్యంతో ప్రవీణ్ మరియు చైతన్య అనే ఇద్దరు వ్యక్తులు గొడవ పడినట్లు, గొడవ అనంతరం వారి మధ్య జరిగిన సంఘర్షణలో నిందితులు మాట్లాడిన మాటల కారణంగా సుబ్రహ్మణ్యం చెరువులో మునిగి మృతి చెందినట్లు మృతుడి తల్లి తన ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తులో సేకరించిన వివరాల ఆధారంగా ప్రవీణ్ మరియు చైతన్యలను నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం వారిని గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, న్యాయస్థానం ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించడం జరిగింది.ప్రజలకు విజ్ఞప్తి: చిన్నచిన్న వివాదాలను గొడవలుగా మార్చుకోకుండా సంయమనం పాటించాలి. ఆవేశంలో మాట్లాడే మాటలు, చేసే పనులు ఇతరుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపవచ్చని ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

ప్రజలకు పోలీసు సేవలను చేరవేయడమే 'సురక్ష' లక్ష్యం

- సాంకేతికతతో మారుతున్న సమాచార వ్యవస్థ
- పోలీసు వ్యవస్థలోని త్యాగాలు, సేవలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: డిజిపి సి.వి. ఆనంద్
- స్థానిక భాషపై పట్టు ఉంటేనే ప్రజలతో మెరుగైన అనుసంధానం
- ప్రాంతీయ యాసలు, భాషా వైవిధ్యమే ప్రత్యేకత
- 'సురక్ష' దిన పత్రిక ప్రథమ వార్షికోత్సవంలో డిజిపి సి.వి. ఆనంద్



సైబరాబాద్, అక్టోబర్ 29 (మహాప్రభ)

మారుతున్న సమాచార వ్యవస్థలో పోలీసుల సేవలు, త్యాగాలు, ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని తెలంగాణ డిజిపి, 'సురక్ష' దినపత్రిక ప్రధాన సంపాదకుడు సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. పోలీసులపై తప్పుడు వార్తలు ప్రచారంలోకి వచ్చినప్పుడు వాస్తవాలను ప్రజలకు వివరించడంతోపాటు, ప్రజా సమస్యలు, పోలీసు సేవలు, నేరాలపై అవగాహన కల్పించడంలో 'సురక్ష' కీలక పాత్ర పోషించాలని సూచించారు. తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సురక్ష' దినపత్రిక ప్రథమ వార్షికోత్సవ సమావేశం గురువారం హైదరాబాద్‌లోని పేట్లబురుజులో ఉన్న సిటీ పోలీస్ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమానికి డీజీపీ సి.వి. ఆనంద్ ప్రధాన సంపాదకుడి హోదాలో హాజరయ్యారు. సైబరాబాద్ పోలీస్ కమిషనర్, 'సురక్ష' కార్యనిర్వాహక సంపాదకుడు రమేష్ ఆయనకు స్వాగతం పలికారు. ప్రముఖ పాత్రికేయుడు పమిడికాల్వ మధుసూదన్, మామిడి హరికృష్ణ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, పోలీసు యూనిట్లకు చెందిన పీఆర్వోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

సాంకేతికతతో మారుతున్న సమాచార వ్యవస్థ

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. సమాచార ప్రసార విధానంలో కాలానుగుణంగా అనేక మార్పులు చోటుచేసుకున్నాయని వివరించారు. గతంలో ఉర్దూ, ఆంగ్లం, తెలుగు పత్రికల ద్వారా ప్రజలకు వార్తలు చేరేవని, అనంతరం టీవీల ద్వారా పరిమిత సమయంలో వార్తలు ప్రసారమయ్యేవని గుర్తుచేశారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడంతో ప్రత్యక్ష ప్రసారాలు, సామాజిక మాధ్యమాలు విస్తృతమయ్యాయని చెప్పారు.

ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో సెల్‌ఫోన్ ఉండటంతో సమాచారం క్షణాల్లో ప్రజలకు చేరుతోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న పరిణామాలను తక్షణమే తెలుసుకునే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. అయితే, సమాచారం వేగంగా వ్యాపిస్తున్న క్రమంలో అందులోని నిజానిజాలను నిర్ధారించడం సవాలుగా మారుతోందని చెప్పారు. కొన్ని సందర్భాల్లో వ్యక్తిగత కారణాలతో పోలీసులపై తప్పుడు కథనాలు ప్రచురించడం, వాస్తవాలను వక్రీకరించడం జరుగుతోందన్నారు.

పోలీసుల సేవలు ప్రజలకు చేరాలి

పోలీసులు విధి నిర్వహణలో ఎదుర్కొనే సవాళ్లు, సమాజం కోసం చేసే త్యాగాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని డిజిపి స్పష్టం చేశారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల సందర్భంగా నిర్వహించే రక్తదాన శిబిరాలు, ఇతర సేవా కార్యక్రమాలు పోలీసుల సామాజిక బాధ్యతకు నిదర్శనమని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు, ప్రత్యేక కథనాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

పోలీసు వ్యవస్థలో చోటుచేసుకుంటున్న మార్పులు, పెట్రోలింగ్ విధానాలు, కిడ్నాప్ కేసులు, వివిధ నేరాలకు సంబంధించిన వివరాలు, ప్రజల భద్రత కోసం చేపడుతున్న చర్యలను సురక్ష లో ప్రచురించాలని అన్నారు. కేసుల దర్యాప్తులో ఎదురయ్యే సవాళ్లు, తప్పిదాల నివారణ, సిబ్బంది మంచి పనులు, వివిధ నేరాల్లో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కథనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీసు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు, ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేలా ప్రత్యేక కథనాలు, వ్యాసాలు రూపొందించాలని తెలిపారు.

స్థానిక భాషపై పట్టు అవసరం

ప్రజలతో మాట్లాడేటప్పుడు స్థానిక భాషపై అవగాహన, పట్టు అధికారులకు ఎంతో అవసరమని డిజిపి అన్నారు. తెలుగు భాష ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. బ్రిటిష్ పాలనలో స్థానిక భాషల అధ్యయనానికి ప్రాధాన్యం ఇచ్చిన విధానాలను ప్రస్తావించారు. స్థానిక భాష తెలిసినప్పుడే ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలు, వారి ఆలోచనా విధానం, సామాజిక పరిస్థితులను అధికారులు అర్థం చేసుకోగలుగుతారని చెప్పారు. తెలుగు భాషకు విశేష సేవలందించిన సి.పి. బ్రౌన్ కడప ప్రాంతంలో పనిచేసిన సమయంలో తెలుగు సాహిత్య గ్రంథాల సేకరణ, ప్రచురణకు కృషి చేశారని గుర్తుచేశారు. ఇక్కడి విషయాలు, విశేషాలను ఇంగ్లీష్, జర్మన్ వంటి ఇతర భాషల్లోకి అనువదించడం ద్వారా భాషా సంపదను విస్తృతంగా పరిచయం చేసే అవకాశం కలిగిందన్నారు. తాను హైదరాబాద్‌లో జన్మించినందున ఇక్కడి ప్రాంతీయ భాషలు, యాసలు, సంస్కృతిపై తనకు ప్రత్యేక అవగాహన ఉందని డీజీపీ పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలోని ప్రాంతాలవారీగా భాషలో కనిపించే వైవిధ్యం, యాసలోని ప్రత్యేకత భాషకు మరింత అందాన్ని తెస్తాయని చెప్పారు. పోలీసు అధికారులు ప్రజలతో నేరుగా మాట్లాడే సమయంలో స్థానిక భాషపై పట్టు సాధిస్తే వారి సమస్యలను సులభంగా అర్థం చేసుకుని, మెరుగైన సేవలు అందించగలరని స్పష్టం చేశారు.

ప్రజలకు పోలీసు సేవలపై అవగాహన కల్పించాలి

పోలీసు శాఖలో చేపడుతున్న సంస్కరణలు, ప్రజలకు అందుబాటులో ఉన్న సేవలు, నేరాల నివారణకు తీసుకుంటున్న చర్యలను నిరంతరం ప్రజలకు తెలియజేయడమే 'సురక్ష' ప్రధాన లక్ష్యంగా ఉండాలని డీజీపీ సూచించారు. వార్తల ప్రచురణలో వాస్తవికత, స్పష్టత, ప్రజోపయోగానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పోలీసు శాఖకు, ప్రజలకు మధ్య సమాచార వారధిగా 'సురక్ష' నిలవాలని ఆకాంక్షించారు.

అక్షర...సురక్ష..

పోలీసు శాఖ అందిస్తున్న సేవలు, నేరాల నియంత్రణకు చేపడుతున్న చర్యలు, విధి నిర్వహణలో పోలీసులు చేస్తున్న కృషిని ప్రజలకు చేరవేయడమే లక్ష్యంగా 'సురక్ష' దినపత్రికను ప్రారంభించినట్లు సైబరాబాద్ పోలీసు కమిషనర్, సురక్ష కార్యనిర్వాహక సంపాదకుడు డా. యం. రమేష్ తెలిపారు. పోలీసు శాఖకు సంబంధించిన వార్తలను నిష్పక్షపాతంగా ప్రజలకు అందించాలన్న ఉద్దేశంతో ఈ పత్రికను తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని పోలీసు యూనిట్లలో జరుగుతున్న కార్యక్రమాలు, సాధిస్తున్న విజయాలు, నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి ప్రచురించడం ద్వారా వివిధ జిల్లాలు, యూనిట్లలో జరుగుతున్న పరిణామాలు పోలీసు సిబ్బందితోపాటు ప్రజలకు కూడా తెలుస్తాయని వివరించారు. పోలీసు సేవలను ప్రజలకు చేరవేయడంలో 'సురక్ష' వారధిగా పనిచేస్తుందని అన్నారు.

పోలీసుల చరిత్రను వారే రాసుకోవాలి

బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ ప్రముఖ పాత్రికేయుడు నార్ల వెంకటేశ్వరరావు ఆలోచనలను ప్రస్తావించారు. తెలుగు భాష, జర్నలిజం, పత్రికల ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. కాలానుగుణంగా పత్రికలు తమను తాము ఆవిష్కరించుకుంటూ, పునర్నిర్మించుకుంటూ, పునరుజ్జీవనం పొందాలని పేర్కొన్నారు.

పోలీసుల సేవలు, త్యాగాలు, విజయాలను ప్రజలకు తెలియజేసేందుకు ప్రత్యేక పోలీసు పత్రిక అవసరమన్నారు. సింహాల చరిత్రను అవే రాసుకోకపోతే వేటగాడు రాసిందే చరిత్రగా మిగిలిపోతుందనే ఉదాహరణను ప్రస్తావిస్తూ.. పోలీసుల సేవలు, త్యాగాల గురించి పోలీసులే వెలుగులోకి తీసుకురావాలని సూచించారు. డిజిటల్ రంగంలో 1957 నుంచి చోటుచేసుకున్న మార్పులను కూడా వివరించారు.

ఆకట్టుకునేలా భాష ఉండాలి

ప్రముఖ పాత్రికేయుడు పమిడికాల్వ మద్దతు మాట్లాడుతూ.. జర్నలిజంలో మాతృభాషపై అభిమానం, భాషపై పట్టు ఎంతో అవసరమన్నారు. మాట్లాడే భాషకు, రాసే భాషకు మధ్య తేడా ఉంటుందని, వార్తలు రాసే సమయంలో తగిన మెళకువలు నేర్చుకోవాలని సూచించారు. సరళమైన, మంచి భాషతో పాఠకులను ఆకట్టుకునేలా, ఆసక్తిగా చదివించే విధంగా వార్తలను వ్యక్తీకరించాలని పేర్కొన్నారు.

గూడూరు శ్రీగురుపీఠంలో ప్రత్యేక పూజలు

- సాయిబాబాకు అభిషేకాలు, దత్తాత్రేయ స్వామికి షోడోపచార పూజలు
- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం... అన్నదాన కార్యక్రమాలు



శివ్వంపేట, అక్టోబర్ 29(మహాప్రభ):

మెదక్ జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా విస్తృత ఖ్యాతి పొందిన గూడూరు శ్రీగురుపీఠంలో గురువారం రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలిరావడంతో శ్రీగురుపీఠం ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా షిరిడి శ్రీ సాయిబాబాకు అభిషేకాలు, విష్ణు సహస్రనామ పారాయణం, అష్టోత్తర శతనామ అర్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీగురుపీఠం అర్చకులు శాసుల నటరాజ్ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించబడాయి. షోడోపచార పూజల ప్రారంభంలో ట్రస్ట్ సభ్యులు, దాతల పేర్లతో పాటు వారి వారి గోత్రనామాలను సంకల్పం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీదత్తాత్రేయ మహాస్వామి పంచాయతీ గురుపరంపర దత్తావతారుల దేవాలయంలో కూడా ట్రస్ట్ సభ్యులు, దాతల గోత్రనామాలతో శాస్త్రోక్తంగా షోడోపచార పూజలు ఆచరించి భక్తులకు కన్నుల పండుగగా హారతి సమర్పించారు. ఆలయమంతా మంత్రోచ్చారణలు, భజనలు, నామస్మరణలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా గూడూరు శ్రీగురుపీఠం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు జిన్నారం పెద్దగోని జి. శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ, శ్రీగురుపీఠం భక్తులకు ఆధ్యాత్మిక శాంతి ప్రసాదించే కేంద్రంగా నిరంతరం సేవలు అందిస్తున్నదని తెలిపారు. గూడూరు శ్రీగురుపీఠంలో ప్రతిరోజూ నిత్య పూజలు నిర్వహిస్తున్నట్లు, మధ్యాహ్నం 12 గంటలకు షిరిడి శ్రీ సాయిబాబా మధ్యాహ్న హారతి, సాయంత్రం 6 గంటలకు ధూప్ హారతి, రాత్రి 8 గంటల 30 నిమిషాలకు తేజ్ హారతి నిత్యక్రమంగా జరుగుతున్నాయని వివరించారు. భక్తులు ఈ నిత్య పూజలు, హారతుల్లో పాల్గొని స్వామివారి కరుణాకటాక్షాలను పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం గూడూరు శ్రీగురుపీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు విస్తృతంగా అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని గూడూరు శ్రీగురుపీఠం ఫౌండర్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు, ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయిబాబా ఉపదేశాల్లో అన్నదానం, సేవలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నదని పేర్కొంటూ, భక్తులకు భోజనం అందించడం ద్వారా సేవాభావాన్ని పెంపొందిస్తున్నట్లు ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, దాతలు, గ్రామ పెద్దలు, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని. భక్తులు స్వామివారి దర్శనం, ప్రసాదం స్వీకరించి మానసిక ప్రశాంతత పొందామని తెలిపారు. గూడూరు శ్రీగురుపీఠం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామానికి విశేష గుర్తింపును తీసుకువస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెద్దగౌని స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజ్యంబిక్షపతి యాదవ్, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, స్థానిక గూడూరు గ్రామ సర్పంచ్ బ్యాగరి నర్సయ్య, ఉప సర్పంచ్ కొత్తపేట వెంకటేశం గౌడ్, భీమనపల్లి మురళి,కొడకంచి సుదర్శన్ గౌడ్ సత్యనారాయణ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కొత్త కారు కొనుగోలు చేసిన వడ్డె పరశురాములు

- శుభాకాంక్షలు తెలిపిన తిరుపతిరెడ్డి

రామాయంపేట అక్టోబర్ 29 మహాప్రభ

నిజాంపేట మండలంలోని షౌకత్‌పల్లి గ్రామానికి చెందిన వడ్డె పరశురాములు నూతన మీఫ్ఫఅఅనఃఫ్ ఽఫ్ఫుతీ కారు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. కొత్త కారు కొనుగోలు చేసిన పరశురాములుకు తిరుపతిరెడ్డి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. నూతన వాహనంతో సురక్షిత ప్రయాణాలు సాగిస్తూ, ఆనందంగా గడపాలని, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం పరశురాములు తిరుపతిరెడ్డిని



శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట సర్పంచి అందె కొండల్‌రెడ్డి, నాయకులు పరశురాములు, మల్లేశం, రాజు నాయక్, కనుక రాజు తదితరులు పాల్గొన్నారు

ఆయకట్టు లేని భూములకూ సాగునీరు అందించిన ఘనత ఆల వెంకటేశ్వర్‌రెడ్డిదే





-పదేళ్లలో ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి రైతులకు అండగా నిలిచాం

-కోయిల్‌సాగర్‌లో నీరున్నా ఆయకట్టుకు నీరివ్వలేని దుస్థితి ఎందుకు? : బీఆర్ఎస్ నేతల నిలదీత

దేవరకద్ర నియోజకవర్గం అక్టోబర్ 29 మహాప్రభ

దేవరకద్ర: ఆయకట్టు పరిధిలో లేని భూములకూ సాగునీరు అందించి రైతుల పంటలను కాపాడిన ఘనత మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డిదేనని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ఎండిన పంటలను పరిశీలించి రైతులకు భరోసా కల్పించిన ఆలపై కాంగ్రెస్ నాయకులు రాజకీయ విమర్శలు చేయడం సరికాదని మండిపడ్డారు. దేవరకద్రలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు కాంగ్రెస్ ప్రభుత్వ సాగునీటి నిర్వహణ తీరుపై ప్రశ్నలు సంధించారు. గత పదేళ్లలో నీటి వనరులను సమర్థంగా వినియోగిస్తూ, అదనపు ఆయకట్టు భూములకూ సాగునీరు అందించేందుకు కృషి చేశామని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ప్రస్తుతం కోయిల్‌సాగర్ ప్రాజెక్టులో 20 అడుగుల మేర నీరు ఉన్నప్పటికీ, కనీసం ఆయకట్టు భూములకైనా నీరందించలేకపోతున్నారని విమర్శించారు. జూరాల నుంచి ముందస్తుగా కోయిల్‌సాగర్‌కు నీటిని నింపుకునే ప్రణాళికపై ప్రభుత్వానికి అవగాహన కొరవడిందని ఆరోపించారు. 36 చెక్‌డ్యామ్‌లు నిర్మించాం.. వాటిని కాపాడాల్సినబాధ్యత లేదా? రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఊకచెట్టు వాగు, కందూరు వాగులపై మొత్తం 36 చెక్‌డ్యామ్‌లను నిర్మించామని బీఆర్ఎస్ నేతలు తెలిపారు. అయితే, ఇసుక తవ్వకాల కారణంగా చెక్‌డ్యామ్‌లు దెబ్బతింటున్నాయంటూ కాంగ్రెస్ నాయకత్వంపై విమర్శలు చేశారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న వేళ రైతులకు అవసరమైన విద్యుత్, సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు తదితర పథకాల ద్వారా అండగా నిలిచామని గుర్తుచేశారు. కాంట్రాక్టర్ల బిల్లుల చెల్లింపుల్లో కమీషన్లు అడుగుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేశారు. రైతుల సంక్షేమం కంటే కమీషన్లకే ప్రాధాన్యమిస్తున్నారంటూ విమర్శించారు. ఆల వెంకటేశ్వర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ డోకూరు నరేందర్‌రెడ్డి, జెట్టి నరసింహారెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొండారెడ్డి, మున్నూరు బాలరాజు తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. అలాగే రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, గురుప్రసాద్, రాధా కొండల్, రాందాస్, రాధాకృష్ణ, సత్యం సాగర్, రాము గౌడ్, నరేందర్ గౌడ్ డోకురాశన్న. పాండు. తదితరులు హాజరయ్యారు.

గురువుల ఆశీస్సులతో సన్మార్గంలో నడవాలి.

మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజలో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్. పద్మా దేవేందర్‌రెడ్డి.



మెదక్ జిల్లా -29అక్టోబర్ (మహాప్రభ).

గురువుల ఆశీస్సులతో జీవితంలో సన్మార్గంలో నడుస్తూ ఆధ్యాత్మిక విలువలను ఆచరించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం.పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బట్టి జగపతి నివాసంలో గురువారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామివారి పాదుకా పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. భగవంతుడు నిర్దిష్టమైన పేరు, రూపానికి పరిమితం కాదని, ప్రతి ఒక్కరిలోనూ దైవత్వాన్ని గుర్తించాలని సూచించారు. తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, మనకు సహాయపడే వ్యక్తులను గౌరవించాలని, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని అన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కర్తవ్యాన్ని విస్మరించకూడదని, చేయాల్సిన పనిని నిష్ఠతో నిర్వహించాలని హితవు పలికారు. కోట్ల రూపాయలు వెచ్చించి అన్నదానం చేసినా, ముందుగా కన్నవారైన తల్లిదండ్రులకు అన్నం పెట్టి, వారి బాగోగులు చూసుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరినీ ప్రేమతో చూడాలని, సేవాభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. బట్టి జగపతి నిష్ఠతో, పవిత్రమైన జీవన విధానాన్ని అలవర్చుకుని పాదుకా పూజ నిర్వహించడం అభినందనీయమని పేర్కొంటూ, ఆయన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూలి పాదుకా పూజ గురువుల పట్ల భక్తి, గౌరవాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు ఆధ్యాత్మిక విలువలను చాటిచెబుతాయని అన్నారు. గురువుల బోధనలను ఆచరిస్తూ ప్రేమ, సేవాభావంతో సమాజానికి మేలు చేయాలని సూచించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.స్వామివారు మెదక్ పట్టణానికి విచ్చేసి తమ కుటుంబంతోపాటు పట్టణ ప్రజలను ఆశీర్వదించడం ఆనందంగా ఉందని బట్టి జగపతి తెలిపారు.కార్యక్రమానికి విచ్చేసిన పద్మా దేవేందర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి,కంఠరెడ్డి. తిరుపతి రెడ్డికి,మెదక్ బ్రాహ్మణ మండలి సభ్యులు, వివిధ గ్రామాల పెద్దలు, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పలువురు ప్రముఖులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

30తులాల బంగారం ఆభరణాలు చోరీ కేసును చెందించిన పోలీస్‌లు.

మెదక్ జిల్లా -29అక్టోబర్ (మహాప్రభ).

మెదక్ జిల్లా నిజాంపేటలో సంచలనం సృష్టించిన 30 తులాల బంగారు ఆభరణాల చోరీ కేసును నిజాంపేట పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు మేకల సంధ్యను అరెస్ట్ చేసి, సుమారు 25 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ప్రెస్‌మీట్‌లో వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నల్గొండకు చెందిన సూరం స్నేహ 2026 ఆగస్టు 26న తన తల్లి ఇంటికి వెళ్లేందుకు బస్సులో నిజాంపేటకు బయలుదేరారు. ఆమె బ్యాగులో సుమారు 30 తులాల బంగారు ఆభరణాలు ఉన్నాయి. రామాయంపేట బస్టాండ్ వద్ద ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు ఆమె బ్యాగులోని బంగారు ఆభరణాలు ఉన్న ప్లాస్టిక్ బాక్స్‌ను చోరీ చేశారు. తల్లి ఇంటికి చేరుకున్న తర్వాత బ్యాగును పరిశీలించగా బంగారం కనిపించకపోవడంతో బాధితురాలు నిజాంపేట పోలీసులను ఆశ్రయించారు. దీంతో క్రైమ్ నం..121/2026, సెక్షన్ 303(2) బి యన్ యస్ కింద కేసు నమోదు చేశారు. ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ ఆదేశాల మేరకు తూప్రాన్ డీఎస్పీ జె. నరేందర్ గౌడ్, రామాయంపేట సీఐ వి. సైదా, నిజాంపేట ఎస్ఐ బి. రాకేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలను విశ్లేషించి నిందితులను గుర్తించారు. ప్రధాన నిందితురాలు మేకల సంధ్యను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుంచి సుమారు 25 తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో భాగంగా చోరీ అనంతరం నిందితులు టి యస్ 08 ఇ యఫ్ 6174 నంబరు గల స్విఫ్ట్ కారులో హైదరాబాద్‌కు వెళ్లి, అక్కడి నుంచి టి జి 07 G 1888 నంబరు గల ఇన్నోవా క్రిస్టా కారులో ప్రయాణించినట్లు పోలీసులు వెల్లడించారు.





సుమారు 25 తులాల బంగారంలో 4 చైన్లు, 4 లాకెట్లు, ఒక పుస్తెల తాడు, 13 బంగారు ఉంగరాలు, ఒక ప్లాటినం ఉంగరం, ఒక నల్లపూసల దండ, 2 బంగారు కంకణాలు, చిన్నపిల్లల 2 జతల గాజులు, 6 జతల బంగారు కమ్మలు, 2 దండ సర్రాలు, ఒక ముక్కేర, ఒక ముక్కుపుల్ల, 2 నల్లపూసల బ్రేస్‌లెట్లు, ఒక సీతపువ్వు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.నిందితులు హైదరాబాద్, కర్నూలు, విజయవాడ, రాజమండ్రి, నిజామాబాద్, మెదక్ తదితర ప్రాంతాల్లో రద్దీగా ఉండే బస్టాండ్లలో పిక్‌పాకెటింగ్‌కు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. పోలీసులకు చిక్కకుండా ఉండేందుకు ఫేస్‌బుక్ మెసెంజర్ ద్వారా పరస్పరం సంప్రదించుకునేవారని పేర్కొన్నారు. ప్రధాన నిందితురాలితో పాటు ఇతరుల పాత్ర, మిగిలిన చోరీ సొత్తు ఆచూకీపై దర్యాప్తు కొనసాగుతోంది.బస్సులు, ఇతర ప్రజా రవాణా వాహనాల్లో ప్రయాణించే సమయంలో విలువైన బంగారు ఆభరణాలు, నగదును సాధ్యమైనంత వరకు వెంట తీసుకెళ్లకుండా ఉండాలని పోలీసులు సూచించారు. తప్పనిసరిగా తీసుకెళ్లాల్సి వస్తే సురక్షితంగా భద్రపరుచుకోవాలని, రద్దీ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని కోరారు.

కేసును ఛేదించడంలో కృషి చేసిన తూప్రాన్ డీఎస్పీ, రామాయంపేట సీఐ, నిజాంపేట ఎస్ఐ, పోలీసు సిబ్బంది, ఐటీ కోర్ బృందాన్ని ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు..

మాల్ ప్రాంత విద్యార్థులకు బస్ పాస్ కౌంటర్లు ఏర్పాటు చేసి బస్సు సౌకర్యం కల్పించాలి

-ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్



దేవరకొండ అక్టోబర్ 29 (మహాప్రభ)

దేవరకొండ: మాల్ ప్రాంత విద్యార్థులు బస్ పాసులు పొందేందుకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని, విద్యార్థులకు అందుబాటులో బస్ పాస్ కౌంటర్లు ఏర్పాటు చేసి, సరిపడా బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డిపో సంబంధిత టీఐ త్రి అధికారి దీప్లా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు,సభావత్ వినోద్,నేతల జైరాం, ఎనుపోతుల పరమేష్,విజయ్, శివ చరణ్, ఆకాష్, ప్రణీత్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

దేవరకద్రలో నూతన బస్ డిపో ఏర్పాటు చేయాలి.. మంత్రులకు ఎమ్మెల్యే జీఎంఆర్ విజ్ఞప్తి



దేవరకద్ర నియోజకవర్గం అక్టోబర్ 29 మహాప్రభ

దేవరకద్ర: ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దామోదర రాజనర్సింహను కోరారు. అలాగే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో నూతన బస్ డిపో ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో గురువారం మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే జీఎంఆర్.. నియోజకవర్గ ప్రజలు ఎదుర్కొనే సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో దేవరకద్ర నియోజకవర్గంలోని గ్రామాల్లో తాగునీటి కొరత ఏర్పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్‌కు అవసరమైన ఆదేశాలు జారీ చేయడంతో పాటు, తాగునీటి సరఫరా మెరుగుదలకు తగినన్ని నిధులు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానుకూలంగా స్పందించారు.

అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన ఎమ్మెల్యే.. దేవరకద్రలో నూతన బస్ డిపో ఏర్పాటు ఆవశ్యకతను వివరించారు. డిపో ఏర్పాటుతో నియోజకవర్గ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, వివిధ ప్రాంతాలకు బస్సుల రాకపోకలు సులభతరమవుతాయని పేర్కొన్నారు. ఈ విజ్ఞప్తిపై మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా సానుకూలంగా స్పందించారు.

నియోజకవర్గంలో తాగునీటి సమస్యకు ముందస్తు పరిష్కారం, రవాణా సౌకర్యాల విస్తరణే లక్ష్యంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మంత్రుల దృష్టికి కీలక అంశాలను తీసుకెళ్లారు.

కిష్టాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డే సందర్భంగా అవగాహన సమావేశం



తూప్రాన్, అక్టోబర్ 29,(మహా ప్రభ)

ఈరోజు తూప్రాన్ మండలం కిష్టాపూర్ గ్రామంలో సివిల్ రైట్స్ డే సందర్భంగా గ్రామంలో కులవివక్ష, సామాజిక అసమానతల నిర్మూలన, సమాన హక్కులు మరియు సామాజిక సామరస్యంపై అవగాహన కల్పించేందుకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తూప్రాన్ డీఎస్పీ శ్రీ నరేంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, సమాజంలో కులం, మతం ఆధారంగా ఎలాంటి వివక్షకు తావు లేకుండా ప్రతి ఒక్కరూ సమాన హక్కులతో జీవించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన హక్కులను గౌరవిస్తూ, ఇతరుల హక్కులకు భంగం కలగకుండా వ్యవహరించాలని తెలిపారు. గ్రామాల్లో కులవివక్ష, అంటరానితనం వంటి సామాజిక దురాచారాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

అలాగే గ్రామంలో అన్ని కులాల ప్రజలు పరస్పర గౌరవం, ఐకమత్యం, సోదరభావంతో మెలగాలని, గ్రామాభివృద్ధి మరియు శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఎలాంటి వివక్ష లేదా అసమానతలు చోటుచేసుకున్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ సమావేశంలో తూప్రాన్ ఎస్ఐ వి. గంగరాజు, ఎస్ఐ మధుసూదన్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్ చుక్క హిమబిందు శ్రీశైలం, ఎస్సీ కమ్యూనిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, వివిధ కులాలకు చెందిన గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులందరూ గ్రామంలో కులవివక్ష, సామాజిక అసమానతలకు తావులేకుండా, అన్ని వర్గాల ప్రజలు సమానంగా గౌరవించబడే విధంగా పరస్పర సహకారంతో వ్యవహరిస్తామని, గ్రామంలో శాంతియుత వాతావరణాన్ని కొనసాగిస్తూ ఐకమత్యంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.సామాజిక సమానత్వం, పరస్పర గౌరవం, సోదరభావం ప్రతి గ్రామానికి పునాది కావాలని, కులవివక్ష లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ కార్యక్రమం ద్వారా పిలుపునివ్వడం జరిగింది.

12వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు

బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులకు అభినందనలు తల్లిదండ్రుల ఆనందోత్సాహం

దేవరకొండ అక్టోబర్ 29(మహాప్రభ)
మునగాల కొండలరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల 12వ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రదానం చేశారు. గోల్డ్ మెడల్స్ అందుకున్న విద్యార్థులు తమ తల్లిదండ్రులతో కలిసి కార్యక్రమానికి హాజరై ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థి జీవితంలో పట్టభద్రులుగా నిలిచే రోజు ఎంతో కీలకమైనదని అన్నారు. డిగ్రీ విద్యను విజయవంతంగా పూర్తి చేసి బంగారు పతకాలు సాధించిన విద్యార్థులు తమ ప్రతిభకు నిదర్శనంగా నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ రంగాల్లో మరింతగా రాణిస్తూ తమ తల్లిదండ్రులకు, కళాశాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి గోల్డ్ మెడల్స్ అందించడం అభినందనీయమని, విద్యార్థులను ప్రోత్సహించడంలో గోల్డ్ మెడల్ డోనర్స్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి మాట్లాడుతూ, గ్రాడ్యుయేషన్ డే విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. కళాశాలలో విద్యను అభ్యసించి ప్రతిభను చాటిన విద్యార్థులు నేడు గోల్డ్ మెడల్స్ అందుకోవడం కళాశాలకు గర్వకారణమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రులు, అధ్యాపకుల కృషి ఎంతో ఉందని, వారి ప్రోత్సాహం మరియు మార్గదర్శకత్వం వల్లే విద్యార్థులు ఉన్నత విజయాలను సాధిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు తమ ప్రతిభను మరింతగా పెంపొందించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ సీఓఈ డాక్టర్ జి. ఉపేందర్ రెడ్డి, గోల్డ్ మెడల్ సెక్రటరీ ఎం.జె.ఎఫ్. లయన్ ధనుంజయ సముద్రాల, సీపీడీసీ సెక్రటరీ ఎం.జె.ఎఫ్. లయన్ డాక్టర్ పెరుమాళ్ళ జాన్ శాంసన్, అలుమ్ని ప్రెసిడెంట్ ఎం.జె.ఎఫ్. లయన్ గాజుల రాజేష్, అలుమ్ని సెక్రటరీ లయన్ డాక్టర్ కేతన బోయిన మల్లికార్జున్, ఎం.జె.ఎఫ్. లయన్ పగిడిమర్రి రఘురాములు, పగిడిమర్రి రాధారాణి, లయన్ మోర భీష్మాచారి, ఇమ్మడి భద్రయ్య, రమావత్ శ్రీను, నెమ్మికంటి గౌరీశంకర్, బెజవాడ శేఖర్, పొనుగోటి జనార్ధన్, తదితర గోల్డ్ మెడల్ డోనర్స్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి. లింగమయ్య, సీఓఈ లింగారెడ్డి, ఎన్సీసీ సీటీఓ నాగేందర్, డాక్టర్ ఎం. ప్రభాకర్, డాక్టర్ వి.మకట్లాల్, డాక్టర్ కే. రేణుక తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. గోల్డ్ మెడల్స్ అందుకున్న విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థులు అభినందించారు. కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని, ఉన్నత లక్ష్యాలను సాధించాలనే స్ఫూర్తిని నింపింది.

లిలేక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం.. సిఐ వెంకటేశ్వర్లు



హైదరాబాద్, అక్టోబర్ 29: మహా ప్రభ
హైదరాబాద్ సైఫాబాద్‌లోని షా ఫంక్షన్ హాల్‌లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా లేక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు. 'రక్తం దానం చేయండి... ప్రాణాలు కాపాడండి!" అనే నినాదంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన పోలీస్ అమరవీరుల స్మృతిని గౌరవించేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఒకరి రక్తదానం వల్ల మరొకరి ప్రాణం కాపాడవచ్చని, ఇది అమరవీరులకు అసలైన నివాళి అని వారు అన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో పాల్గొని ప్రాణాలు కాపాడాలని ప్రజలను, యువతను లేక్ పోలీస్ స్టేషన్ సీఐ వెంకటేశ్వర్లు కోరుతున్నారు. ఈ మహోత్తర కార్యక్రమంలో వెంకట్ కుంట ముదిరాజ్ అండ్ టీమ్ పాల్గొని రక్తదానశీ చేశారు.రక్త దానం చేయాలనుకునే వారు షా ఫంక్షన్ హాల్, సైఫాబాద్‌కు వచ్చి పాల్గొనవచ్చు.
మరిన్ని వివరాలకు 87126 61598 నంబర్‌కు సంప్రదించవచ్చని అధికారులు తెలిపారు.

పట్టభద్రులందరూ ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలి

-నవంబర్ 6 వరకు గడువు.. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
-దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ అక్టోబర్ 29(మహాప్రభ)
దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులందరూ తమ ఓటు హక్కు కోసం ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియకు నవంబర్ 6వ తేదీ వరకు మాత్రమే గడువు ఉన్నందున, చివరి తేదీ కోసం వేచి చూడకుండా వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టభద్రుల ఓటు ప్రజాస్వామ్యంలో కీలకమైనదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును పొందేందుకు ముందుగానే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అవసరమైన సంబంధిత ధ్రువపత్రాలను సిద్ధం చేసుకొని సమీపంలోని ఆన్‌లైన్ కేంద్రంలో ఓటు నమోదు చేసుకోవాలని తెలిపారు.పట్టభద్రుల సౌకర్యార్థం దేవరకొండ ఎమ్మెల్యే నివాసంలోని క్యాంపు కార్యాలయంలోనూ పట్టభద్రుల ఓటు నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన పట్టభద్రులు తమ సంబంధిత సర్టిఫికెట్లతో క్యాంపు కార్యాలయానికి వస్తే ఆన్‌లైన్‌లో ఓటు నమోదు చేసుకునేందుకు సహకారం అందిస్తామని వెల్లడించారు.పట్టభద్రుల ఓటరు నమోదు కోసం ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బాలు నాయక్ కోరారు. గడువు ముగిసిన తర్వాత ఇబ్బందులు ఎదురుకాకుండా ముందుగానే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గంలోని పట్టభద్రులు ఈ సమాచారాన్ని తమ స్నేహితులు, కుటుంబ సభ్యులకు తెలియజేసి, అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చొరవ చూపాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

అండర్-19 రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు



దేవరకొండ డివిజన్ అక్టోబర్ 29 (మహాప్రభ)
నేరడుగొమ్ము మండల కేంద్రంలోఉన్నఆదర్శపాఠశాల విద్యార్థులు బుధవారం నల్గొండమేకలఅభినవ్వేడియంలో జరిగిన సెలక్షన్ లో భాగంగా అండర్-19 రాష్ట్ర స్థాయిక్రికెటపోటీలకుఎంపిక కావడంఎంతోగర్వకారణం.అండర్ -19 రాష్ట్రస్థాయి క్రికెటగాను ఎంపికైన బాలురు ఎస్. బాబు,బాలికలు:-కే. ఇందు,ఎల్.ఏనుక ఎంపికయ్యారు.ప్రతిభ,పట్టుదల,కఠోర సాధనతో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం సాధించినవిద్యార్థినీ,విద్యార్థులకు పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు,పీడీ అభినందనలుతెలియజేశారు.రాష్ట్ర స్థాయిలో జరిగే ఈ క్రికెటపోటీల్లోవిద్యార్థులు తమ అత్యుత్తమ ప్రతిభను కనబరిచి,జట్టుకు విజయాన్ని అందించాలనిఆకాంక్షించారు.క్రీడల ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూరి ్తపెంపొందుతాయని పేర్కొన్నారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించిఆదర్శపాఠశాలకు,నల్గొండ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గణేష్,పీడీ శ్రీను నాయక్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

మండల ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్‌లో ఆర్ఆర్ విద్యార్థుల ప్రభంజనం

-ఐదు ట్రోఫీలు, 28 అథ్లెటిక్స్ పతకాలతో సత్తా చాటిన విద్యార్థులు



కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం (మహా ప్రభ దినపత్రిక) అక్టోబర్ 29.
పాల్వంచ: మండల స్థాయిలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) క్రీడా పోటీల్లో ఆర్ఆర్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయాలు సాధించారు. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు మొత్తం ఐదు ట్రోఫీలతో పాటు అథ్లెటిక్స్ విభాగంలో 28 పతకాలు సాధించి పాఠశాలకు గుర్తింపు తీసుకొచ్చారు. విద్యార్థులు క్రీడల్లో చూపిన ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణకు ఈ విజయాలు నిదర్శనంగా నిలిచాయి. చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం వల్లే ఇలాంటి విజయాలు సాధ్యమవుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు . నరేందర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విజేత విద్యార్థులను అభినందించింది. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీల్లో పాల్గొని ఉన్నత స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. విద్యార్థుల విజయాల పట్ల పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్ఆర్ పాఠశాల విద్యార్థులు సాధించిన ఈ విజయాలు ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పాఠశాల యాజమాన్యం పేర్కొంది.

వివాహమహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పిఎసిఎస్ జాలేనరసింహారెడ్డి.



దేవరకొండ డివిజన్
అక్టోబర్ 29 (మహాప్రభ)
చందంపేట మండలంలోని నల్లచెలమూల గ్రామానికి చెందిన గురువారం.శ్రీమతి వంగూరి భారతమ్మశ్రీనయ్య గార్ల కుమారుడుఆంజనేయులు, నవ్య) ల దేవరకొండ పట్టణంలోని ముదిగొండ రోడ్డులో సాయి రమ్య ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ మహోత్సవ పాల్గొన్నారు.
కార్యక్రమంలోపాల్గొనినూతనవధూవరులనుఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నల్లచెలమూల గ్రామ ప్రజలు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి కంఠారెడ్డి తిరుపతిరెడ్డి రూ.5 వేల ఆర్థిక సాయం



పాపన్నపేట,
అక్టోబర్29(మహాప్రభ)
పాపన్నపేట మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామానికి చెందిన ముమ్మని బాలయ్య అకాల మరణం పట్ల బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలిచేందుకు తనవంతు సహాయంగా రూ.5 వేల ఆర్థిక సాయాన్ని గ్రామ బీఆర్ఎస్ నాయకుల ద్వారా అందజేశారు.బాలయ్య మరణంతో బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి తోడుగా నిలవాలనే ఉద్దేశంతో ఆర్థిక సహాయం అందించినట్లు నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అబ్లాపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకులు కానాపురం లింగంగౌడ్, కొంపల్లి కిష్టయ్య, ముమ్మని బాగయ్య, ముమ్మని నర్సింలు, చాకలి కుమార్, షెగ్గారి నర్సింలు, షెగ్గారి రమేష్‌గౌడ్, సీతానగరం నరేష్, చీకోటి ఎల్లప్పతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ,
అక్టోబర్ 29: (మహాప్రభ)
ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గంలోని ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. గురువారం అధికారులతో సమీక్ష నిర్వహించి, తాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు నిరంతర తాగునీటి సరఫరా అందించడమే లక్ష్యంగా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

ప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం
కార్యక్రమంలోపాల్గొన్న-బిఆర్ఎస్,దేవరకొండనియోజకవర్గం నాయకులు వడ్డ రమేష్.



దేవరకొండ డివిజన్ అక్టోబర్ 29(మహాప్రభ)
హైదరాబాద్ లో హయత్ నగర్ నూతనంగా నిర్మించిన ప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీదేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్డ రమేష్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రజా కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్యం సభ్యులు.విజయ్ ,రాజ్ , రమేష్, హనుమంతు, తదితరులు ఉన్నారు.

డ్రోన్ పిచికారీతో సమయం, శ్రమ ఆదా

-రైతులు ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి : ఏడీఏ వసంత సుగుణ



బచ్చన్నపేట, అక్టోబర్ 29 (మహాప్రభ)
: రైతులు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని సాగు ఖర్చులను తగ్గించుకోవాలని జనగామ ఏడీఏ వసంత సుగుణ సూచించారు. బుధవారం బచ్చన్నపేట మండలంలో ఆత్మ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రోన్ పిచికారీ ప్రదర్శనలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వరి పొలంలో నానో యూరియా, పత్తి పొలంలో వేప నూనెను డ్రోన్ల ద్వారా పిచికారీ చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ డ్రోన్ల వినియోగంతో పిచికారీకి పట్టే సమయం, శ్రమ తగ్గడంతో పాటు రైతులకు ఆరోగ్య భద్రత కూడా లభిస్తుందని తెలిపారు. నానో యూరియా, వేప నూనె వినియోగం పంటల సంరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వ్యవసాయాన్ని మరింత లాభదాయకంగా మార్చుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య, సర్పంచ్ అల్వాల్ నరసింహారావు, వ్యవసాయ విస్తరణాధికారి రాజేష్, ఆత్మ కమిటీ సభ్యులు, కృషి సఖీలు, రైతులు పాల్గొన్నారు.

'కల్ట్' ట్రైలర్ రిలీజ్..

-రక్తపాతం, భయంకరమైన హత్యలతో విశ్వక్ సేన్ విశ్వరూపం!



టాలీవుడ్ నటుడు విశ్వక్ సేన్ మరోసారి దర్శకుడిగా తన సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో తెరకెక్కిన తాజా చిత్రం 'కల్ట్' ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. భారతీయ సినిమాలో తొలి స్లాషర్ చిత్రంగా ప్రచారం పొందుతున్న ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్ లభించింది. థియేటర్లలో విడుదలకు కొన్ని గంటల ముందు చిత్రబృందం రిలీజ్ ట్రైలర్‌ను విడుదల చేసింది. కత్తిపోట్లు, కోతలు, భయపెట్టే సన్నివేశాలతో నిండిన ఈ ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఇప్పటికే విడుదలైన తొలి ట్రైలర్‌లో సినిమా నేపథ్యాన్ని పరిచయం చేస్తూ, ఓ పార్టీలో జరిగే హింసాత్మక ఘటనల గురించి చూపించారు. తాజాగా వచ్చిన రిలీజ్ ట్రైలర్‌లో మాత్రం విశ్వక్ సేన్ పోషించిన డీఎస్పీ సంకల్ప్ నాయక్ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చారు.గోవాలో స్థానికులు స్థానికేతరులను, ముఖ్యంగా తెలుగు వారిని ఇబ్బందులకు గురిచేయడాన్ని సంకల్ప్ సహించడు. వారిని రక్షించాలనే ఉద్దేశంతో గోవాకు వెళ్లిన అతడి చుట్టూ కథ తిరుగుతుంది. ట్రైలర్ చివర్లో పార్టీలో అతడు సాగించే హత్యాకాండను చూపించారు. యాక్షన్‌తో పాటు స్లాషర్ తరహా సన్నివేశాలు ట్రైలర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. సంకల్ప్ నాయక్ పాత్రలో విశ్వక్ సేన్ దూకుడు, క్రూరత్వం స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాత్రకు తగ్గట్టుగా ఆయన ఆగ్రహభరితమైన నటన ఆకట్టుకుంటోంది. హింసాత్మక సన్నివేశాలను కూడా ప్రత్యేకమైన శైలిలో, కొంత కార్టూన్ తరహా రూపంలో తెరకెక్కించడంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఈ చిత్రంలో మురళీ శర్మ రాజకీయ నాయకుడిగా, శ్రీకాంత్ అయ్యంగార్ సీనియర్ పోలీసు అధికారిగా నటిస్తున్నారు. గాయత్రి భరద్వాజ్, తారక్ పొన్నప్ప తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తారక్ సినిమాస్ పతాకంపై సందీప్ కకరాల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రవి బస్రూర్ సంగీతాన్ని అందించగా, తరుణ్ భాస్కర్ సంభాషణలు రాశారు. విడుదల ట్రైలర్‌లో కనిపిస్తున్న రక్తపాతం, వేగవంతమైన యాక్షన్ సన్నివేశాలు సినిమాపై అంచనాలను పెంచుతున్నాయి. మరి 'కల్ట్' ప్రేక్షకులను ఏ మేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

అది సీక్వెల్ కాదు, అక్కడితోనే క్లోజ్..

- ధనుష్ 'ఓం' సినిమాపై క్లారిటీ ఇచ్చిన డైరెక్టర్!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న హై-వోల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఓం -- చాప్టర్ 1. 'అమరన్' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రాజ్ కుమార్ పెరియసామి తెరకెక్కిస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించి దర్శకుడు రాజ్ కుమార్ పెరియసామి వెల్లడించిన ఆసక్తికరమైన విషయాలు సినిమాపై మరింత హైప్‌ను పెంచుతున్నాయి.'ఓం' చాప్టర్ 1, చాప్టర్ 2 సినిమాల మధ్య ఎలాంటి సంబంధం లేదని దర్శకుడు స్పష్టం చేశారు. ఈ సినిమా టైటిల్‌లో 'చాప్టర్ 1' అని ఉన్నప్పటికీ, ఇది రెండు భాగాలుగా కొనసాగే సీక్వెల్ కాదని, మొదటి భాగంతోనే ఈ కథ పూర్తిగా ముగిసిపోతుందని ఆయన వెల్లడించారు. అలాగే తాము ఈ చిత్రాన్ని కేవలం ఒక భాషలో మాత్రమే కాకుండా, ద్విభాషా చిత్రంగా ప్లాన్ చేయనప్పటికీ.. తమిళ మరియు తెలుగు ప్రేక్షకులు ఇద్దరూ దీన్ని తమ సొంత స్ట్రెట్ సినిమా అనే అనుభూతిని పొందుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో నటీనటుల పాత్రలు అంత్యంత ప్రత్యేకంగా ఉంటాయని దర్శకుడు తెలిపారు. ముఖ్యంగా నేచురల్ బ్యూటీ సాయి పల్లవి (ఏఎస్‌పీ నిత్యా రెడ్డి పాత్రలో) మరియు టాలెంటెడ్ యంగ్ హీరోయిన్ శ్రీలీల ఇద్దరి పాత్రలు వారి ఇప్పటివరకు చేసిన సినిమాలకు, వారి కంఫర్ట్ జోన్‌కు పూర్తిగా భిన్నంగా, అవుట్ అండ్ అవుట్ కొత్తగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ధనుష్‌తో పాటు మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి, దిగ్గజ నటుడు నసీరుద్దీన్ షా వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వండర్‌బార్ ఫిలింస్ మరియు ఆర్‌టేక్ స్టూడియోస్ పతాకాలపై అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 20న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



హీరోయిన్ కీర్తి సురేశ్‌కు చేదు అనుభవం..

మద్యం మత్తులో వ్యక్తి అసభ్య ప్రవర్తన.. భర్త సీరియస్..

టాలీవుడ్, కోలీవుడ్‌లలో తనదైన అభినయంతో, సహజమైన నటనతో స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలుగుతున్న హీరోయిన్ కీర్తి సురేశ్. మహానటి సినిమాకుగానూ జాతీయ అవార్డు అందుకున్న ఈ అమ్మడు ఇప్పుడు కంటెంట్ ప్రాధాన్యత ఉన్న చిత్రాలను ఎంచుకుంటూ ప్రశంసలు అందుకుంటున్నారు. హిట్టు, ఫ్లాపులతో సంబంధమే లేకుండా ప్రేక్షకులు మెచ్చే కథలను ఎంపిక చేసుకుంటూ బిజీగా ఉంటుంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి సురేశ్ తన జీవితంలో ఎదురైన ఊహించని సంఘటన గురించి పంచుకుంది. సినిమాలతో ఎప్పుడూ బిజీగా ఉండే ఈ బ్యూటీకి ఇటీవల విమాన ప్రయాణంలో ఒక చేదు అనుభవం ఎదురైనట్లు చెప్పుకొచ్చింది. సెలబ్రిటీలు ఎక్కడికి వెళ్లినా వారిని గుర్తించి అభిమానం చూపించడం సాధారణమే అయినప్పటికీ, కొంతమంది ప్రవర్తించే తీరు ఒక్కోసారి ఇబ్బందికరంగా మారుతుంటుంది. తాజాగా కీర్తి సురేశ్ విషయంలోనూ అదే జరిగిందని వెల్లడించింది.వివరాల్లోకి వెళితే.. కీర్తి సురేశ్ తన భర్తతో కలిసి విమాన ప్రయాణంలో ఉన్న సమయంలో తోటి ప్రయాణికులలో ఒక వ్యక్తి మద్యం మత్తులో ఆమె వద్దకు వచ్చాడని తెలిపింది. విమానం గాల్లో ఉండగానే ఆ వ్యక్తి పరిమితులు మీరి ఆమెతో సెల్ఫీ దిగాలని తీవ్రంగా ఇబ్బంది పెట్టాడని వెల్లడించింది. కేవలం ఫొటో కోసమే కాకుండా, ఆయన ప్రవర్తించిన తీరు కాస్త అభ్యంతరకరంగా ఉండటంతో కీర్తి సురేశ్ తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని.. వెంటనే అతడికి దూరంగా జరిగినట్లు వెల్లడించింది.వెంటనే అప్రమత్తమైన తన భర్త ఆంటోని సీరియస్ అయ్యాడని.. అయినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో అక్కడే ఉన్న విమాన సిబ్బందిని పిలిచినట్లు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన క్యాబిన్ క్రూ సిబ్బంది జోక్యం చేసుకుని ఆ వ్యక్తిని అక్కడి నుంచి పంపించివేశారని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేశ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. సెలబ్రిటీల వ్యక్తిగత భద్రత , ప్రైవసీకి భంగం కలిగించేలా ఇలా ప్రవర్తించడం పట్ల నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా సరే అభిమానం పేరుతో హద్దులు మీరి ప్రవర్తించడం సరికాదని, విమానాలలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సోషల్ మీడియా వేదికగా కామెంట్లు పెడుతున్నారు.

నిహారిక కొణిదెల నిర్మాణంలో నూతన చిత్రం 'పాకెట్ రాకెట్స్'..

-టైటిల్ పోస్టర్ రిలీజ్!



ప్రముఖ నటి, నిర్మాత నిహారిక కొణిదెలకు చెందిన 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్', 'మాక్సిమం సిటీ స్టూడియోస్' సంస్థలు సంయుక్తంగా నూతన చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి 'పాకెట్ రాకెట్స్' అనే ఆసక్తికరమైన టైటిల్‌ను ఖరారు చేయగా, బుధవారం నాడు దీనికి సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. రుద్ర అత్రి దర్శకత్వంలో యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో 'కమిటీ కుర్రోళ్ళు' ఫేమ్ త్రినాథ్ వర్మ, నూతన నటుడు నిర్మల్ హీరోలుగా నటిస్తుండగా, 'శుభం' ఫేమ్ శ్రియా కొంతం హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే ఇందులో ప్రముఖ నటుడు జేడీ చక్రవర్తి ఒక ముఖ్యమైన పాత్రలో కనిపించనున్నారు.విదేశాల్లో చదువుకోవాలని కలలు కనే ఓ కుర్రాడు, ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి గ్యాబ్లింగ్ (జూదం) వైపు అడుగులు వేయడం, ఆ తర్వాత అతని జీవితంలో ఎదురైన ఊహించని పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా అత్యంత ఆసక్తికరంగా సాగనుంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ పూర్తి కాగా, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ మూవీకి సంబంధించిన టీజర్ అలాగే రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించనున్నారు. పద్మజ కొణిదెల, రాహుల్ రాఘవేంద్ర, రాహుల్ నిమ్మకూరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ చిత్రానికి గ్యానీ సంగీతం అందిస్తుండగా, ఎదురోలు రాజు సినిమాటోగ్రాఫర్‌గా, అన్వర్ అలీ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. త్రినాథ్ వర్మ, శ్రియా కొంతం, నిర్మల్, జేడీ చక్రవర్తితో పాటు శ్రీనివాస్ అవసరాల, శ్రీనివాస్ వడ్లమాని, కిరిటీ దామరాజు తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఆ బాధ జీవితాంతం వెంటాడుతుంది

పాన్ ఇండియా స్టార్ రామ్ చరణ్, బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ జంటగా నటించిన సినిమా పెద్ది. డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కించిన ఈ మూవీ సూపర్ హిట్ అయ్యింది. కానీ ఇందులో అచ్చియమ్మ పాత్రలో నటించిన జాన్వీ కపూర్ ను చూపించిన విధానంపై తీవ్ర విమర్శలు వచ్చాయి. మహిళలను కించపర్చేలా ఆమె పాత్రను చూపించారని.. అవసరానికి మించిన గ్లామర్, అలాగే అసభ్యకరంగా చూపించారంటూ సోషల్ మీడియాలో మండిపడ్డారు నెటిజన్స్. అలాగే పలువురు సెలబ్రిటీలు సైతం ఈ వివాదంపై రియాక్ట్ అయ్యారు. అయితే తాజాగా పెద్ది వివాదం పై జాన్వీ కపూర్ స్పందించారు. బాలీవుడ్ ప్రొడ్యూసర్ కరణ్ జోహర్ హోస్ట్ చేస్తున్న కాఫీ విత్ కరణ్ షోలో పాల్గొన్న జాన్వీ కపూర్ పెద్ది వివాదంపై తన ఆలోచనలను, అలాగే ఆ సమయంలో తాను మౌనంగా ఉండటానికి కారణాలను వెల్లడించింది. పెద్ది విషయంలో ఏం జరిగింది. అది నిన్ను చాలా విధాలుగా ప్రభావితం చేసిందని నాకు తెలుసు. ఎందుకంటే ఆరోజు నేను నీతో మాట్లాడాను. ఆ సీన్స్ చిత్రీకరిస్తున్నప్పుడు నువ్వు ఎందుకు ఆపలేదు అని ప్రశ్నించే వర్గం ఉంది. దీనిపై నీ సమాధానం ఏంటీ అని ప్రశ్నించారు కరణ్ జోహర్.దీనిపై జాన్వీ కపూర్ స్పందిస్తూ.. సినిమా కోసం ఎంతో మంది కష్టపడ్డారని నాకు తెలుసు. అందుకే ఆ విషయం గురించి మాట్లాడటానికి ఆలోచించాను. పెద్దిలో నా పాత్రను చూపించి తీరు సమాజంపై.. ముఖ్యంగా మహిళల పట్ల ఉండే దృక్పథంపై ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉందని అన్నారు జాన్వీ. అయితే ఈ విషయంలో నేను కూడా బాధ్యత తీసుకోవాలి. ఇప్పటికీ ఆ విషయంపై నాకు బాధగా ఉంది. ఆ భారాన్ని నేను ఎప్పటికీ మోస్తూనే ఉంటాను అని చెప్పుకొచ్చారు. ఇకపై తాను ఈ విషయం గురించి ఎక్కడా ప్రస్తావించాలనుకోవడం లేదని.. అలా మాట్లాడితే ఇతరులను నిందించినట్లు అవుతుందని అన్నారు. ఆ సమయంలో నేను నా అభ్యంతరాలను గట్టిగా వినిపించి ఉండాల్సింది అని అన్నారు.భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు మళ్లీ ఎదురుకాకుండా చూసుకోవడమే ఇప్పుడు తన ముందున్న లక్ష్యమని అన్నారు. సాధారణంగా దర్శకుడు చెప్పిన విధంగా పనిచేయాలనే ఒత్తిడి నటీనటులపై ఉంటుందని.. ప్రొఫెషనల్ గా ఉండాలనే ఉద్దేశంతో దర్శకుడు చెప్పింది చేశానని అన్నారు. అలా అని తప్పును ఇతరులపై నెట్టడం తనకు నచ్చదని అన్నారు. ఈ వివాదం తనకు ఎప్పటికీ బాధాకరమైన అనుభవంగానే మిగిలిపోతుందని అన్నారు. ప్రస్తుతం జాన్వీ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.



Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com